ఆంధ్రపత్రిక.

316644

The Andhra Patrika, Madras. } Regd No 1118. Vol. 33 WEDNESDAY 4th September 1946 No. 132 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

'సంపూర్ణ స్వాతంత్ర్యసాధనే మా అందరి లక్ష్యం'

బొంబయి నగరములో కొత్త ప్రాంతాలకు మతకలహాలవ్యాప్తి

మూడు రోజుల సంఘర్షణలలో 85 మంది మరణం, 300 మందికిగాయాలు

బొంబయి, సెప్టెంబరు 3. నిన్నను, మొన్నను అల్లరులు జరిగిన ప్రాంతములలో కర్ఫ్యూ ఉత్తరువులను కఠినముగా అమలు జరిపినందున నేడాప్రాంతాలలో ఎలాంటి అల్లరులూ జరుగలేదు కాని, బొంబయి ఉత్తరప్రాంతములలో నేడు కొత్తగా ప్రారంభమయినవి

విక్టోరియాగార్డెన్స్ ప్రాంతములో రెండు మూరాలు రాళ్లు, సోడాబుడ్లు, కర్రలు తీసుకొని కొట్టుకోవడం ప్రారంభించారు వెంటనే పోలీసులు వచ్చి 22 గుండ్ల పేల్చారు ఇద్దరు మరణించారు. 8 మంది గాయపడినారు

ఇవాళ ఉదయం 10 గంటలవరకూ 85 మంది మరణించినారనీ 300 మంది గాయపడినారని తెలుస్తూవుంది

అనుమానంమీద ఇంతవరకూ 600 మందిని అరెస్టుచేసినారు.

ఉత్తరభాగంలో కూడా దారినిపోయేవారిని పొడిచివేయడం జరిగింది. రెండు దుకాణాలను దోచివేసినారు.

24 గంటల కర్ఫ్యూ అమలుజరిపిన ప్రాంతాలు మాత్రం నిశ్శబ్దంగా ఉన్నవి

నిన్నటి పరిస్థితి

బొంబయి, సెప్టెంబరు 2: అక్కడక్కడ చెదురుమదురుగా దారిపోయే వారిని పొడిచివేయడము జరిగినా మొత్తంమీద బొంబయి పరిస్థితి సాయంకాలం ఆరుగంటలవరకు కొంత మెరుగ్గానే ఉన్నదని రాష్ట్రీయప్రభుత్వ ప్రకటన తెలుపుతూవున్నది. పోలీసులు మూడుదఫాలు కాల్పులు చేయవలసి వచ్చిందనీ, చిన్నచిన్నదుకాణాల లూటీజరిగిందనీ, నిప్పుముట్టించే ప్రయత్నం ఒకేఒక చోట జరిగిందనీకూడా ఈ ప్రభుత్వప్రకటనవల్ల తెలుస్తూవున్నది.

పరిస్థితులు ఉదయంనుంచి క్రమంగా మధ్యాహ్నం రెండుగంటలవరకి తీవ్రమౌతూవచ్చినవనీ, ఆ తరువాత తీవ్రత తగ్గి సాయంకాలానికిఅంతా శాంతించిందన్నారు అధికారులు.

ప్రధాన రహదారుల కలయిక తావుల లోనూ, ఇతర ప్రధానకేంద్రములలోనూ పోలీసులకు సైనికులు కర్ఫ్యూ ఉత్తరువులను అమలు జరపడములో తోడ్పడినారు.

అధికారవర్గాల అంచనా ప్రకారము ఉదయంనుంచి సాయంకాలం ఆరుగంటలవరకి మరణించినవారు 9 మంది అనీ, గాయపడినవారు 88 మంది అనీ తెలుస్తున్నది

బొంబాయి ప్రభుత్వంవారు ముందుగా జాగ్రత్తపడి, బాగా బందోబస్తుచేసి 24 గంటల కర్ఫ్యూ అమలుజరిపి అల్లరిజరిగిన ప్రాంతములచుట్టూ సైనికదళములను వుంచినందున అల్లరి ఇతరప్రాంతములకు వ్యాపించుటకు వీలుగాకుండానే తుంచివేయడానికి సాధ్యము అయినది.

కాని ఇంతబందోబస్తుచేసి, ఇన్నిచివారణ చర్యలు తీసుకున్నప్పటికీ కూడా రాత్రివరకి మరణించిన వారి సంఖ్య

(2-వ పేజీ చూడుడు)

జయకర్‌గారి ఎన్నిక

పూనా, సెప్టెంబరు 2 శాసనసభ్యుల్లో బొంబాయి ఎసెంబ్లీ సమావేశము ప్రారంభమైనప్పుడు ప్రజా ప్రతినిధి పరిషత్ అధ్యక్షత్వమునకు రాజీనామానిచ్చిన శ్రీశాంతిలాల్ షాగారి స్థానానికి డా॥ ఎమ్. ఆర్ జయకర్‌గారు పోటీలేకుండ ఎన్నుకొనబడినట్లు ప్రకటన జరిగెను. ఆ ప్రె

కొత్తప్రభుత్వవిధానంపై నెహ్రూ వివరణ

"ఈ మంత్రివర్గం సమష్టిబాధ్యతతో పనిచేస్తుంది"

40 కోట్లమంది భారతీయుల క్షేమానికి కృషి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2. "మేము ఏకకూటంగా, ఒకే ఒక మంత్రిమండలివలె కలసిమెలసి పనిచేయబోతున్నాము ఎవరి శాఖవ్యవహారాలను గురించి వారేగాకుండా వివిధ ప్రధాన సమస్యలపైనా అందరమూ కలిసి చర్చించి, సమష్టి బాధ్యతతో సమష్టి నిర్ణయాలను చేస్తాము." అని నూతనప్రభుత్వ నాయకుడు పండిట్ నెహ్రూ ఈ సాయంత్రం పత్రికాప్రతినిధులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో తెలియజేశాడు.

"భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సమకూర్చాలనే లక్ష్యాన్ని సాధించడానికే మేము ఈ కొత్త ప్రభుత్వంలో చేరుతున్నాము." అని కూడా నెహ్రూ స్పష్టపరిచాడు.

నెహ్రూ ప్రసంగంలోని ముఖ్య ప్రధానాంశాలు ఇవి "ప్రభుత్వంలో ఇప్పటివరకు ఎవరికైతే ప్రతికూలంగా వున్నామో వారితోనే ఇప్పుడు సహకారం చేయబోతున్నామంటే, ఇక్కడవున్న విదేశీయ పాలకులు ఇక మనదేశంలో తాత్కాలికంగా మాత్రమే వుండబోతున్నారు కాబట్టి ఇలా చేస్తున్నాము ఈ విదేశీయులు మనదేశంలో ఇక అధికారంలో వుండేది తాత్కాలికంగా మాత్రమే. వీరితో సహకరిస్తున్న మాకు ప్రతి భారతీయుడి సహకారం కూడా తప్పనిసరిగా కావలసివుంటుంది. ఈ విదేశీ పాలకులు మనదేశంనుంచి వెళ్లిపోక తప్పదు. అంటే శారీరకంగా నిర్గమిస్తారని కాదు. భారతదేశంలో వారవుండడం మనకు ఇష్టమే కాని, పాలకులు హోదాలో మాత్రం వుండడానికి వీల్లేదు. ఎందుచేతనంటే భారతీయులకే మంచిమిత్రం భారతదేశ పరిపాలనా వ్యవహారాలను భారతీయులే నిర్వహిస్తారు. ఈ దేశంలో నివసించే ప్రజలకేమూస్తే ముఖ్యంగా దృష్టిలో వుంచుకొని భారతీయులు పరిపాలన సాగిస్తారుగాని, ఇతరుల కెవరికీ

(2 పేజీ చూడుడు)

"పూర్ణస్వరాజ్యమునకు ఎట్టకేలకు ద్వారములు తెరువబడినవి"

తాత్కాలికప్రభుత్వ స్థాపనానంతరం ఢిల్లీలో గాంధిజీప్రసంగం

ఢిల్లీ, సెప్టెంబరు 2 "పూర్ణస్వరాజ్యమున కిప్పుడు ఎట్టకేలకు ద్వారములు తెరువబడినవి. ఈ శుభదినమునకై ఏండ్లకొలదిగా భారతజాతి యావత్తూ కలవరించి కలవరించి కష్టములకోర్చి నిరీక్షించినది. నేటికి బ్రిటిషువారు మనస్ఫూర్తిగా మన నాయకులతో సౌమ్య సమాధానపద్ధతికి వచ్చిరి కనుక, బ్రిటిషువారితో మన కిదివరలో ఏ విధమయిన వివాదములు కలిగియుండినప్పటికిని వారియెడల మనము కృతజ్ఞులమయి యుండవలెను" అని నేటి సాయంకాలము ఢిల్లీలో గాంధిమహాత్ముడు ప్రార్థనానంతరము ప్రసంగిస్తూ చెప్పాడు—

"వైస్రాయిభవనము పేదవారికి ఆస్పత్రి కాగలదని లండనునందు జరిగిన రౌండు టేబిలు సభయందు నేను పల్కిన వాక్యములను నాకు తిరిగి జ్ఞాపకముచేయుచు, అట్టి మార్పు ఎప్పుడు జరుగునని ప్రశ్నించుచు ఒక విలేఖరి నాకు వ్రాసెను. ఇది నా మనస్సులో ఉన్న విషయమే. ప్రజల చేతులలోనికి ప్రభుత్వాధికార మంతయును పూర్తిగా వచ్చిన పిమ్మట ఆ పని తప్పకుండా జరుగగలదు.

సంపూర్ణ స్వాతంత్ర్యము ఇంకా లభించలేదు. నేను లండను సభలో ఆ మాటలను పల్కినప్పుడు అతిశయోక్తిగా మాట్లాడలేదు. మారాజనులు కూడా పేద ప్రజలలో చేరినవారే. వైస్రాయి యింకా ఆ భవనంలో కాపురమున్నాడు. ఆయన ఆ పదవిలో ఉన్నంత కాలము ఆదివ్య హర్మ్యమును ఆయన ఖాళీచేసి పోవలెననుట మర్యాదగా ఉండదు మనిషి మాత్రావశిష్టమహీపతియైన జవహరిలాలు నెహ్రూగారును ఆయన తో బాటు తాత్కాలిక ప్రభుత్వాధికారమును వహించిన ఆయన సహచరులును దేశమునకు ఏ సేవాసహాయము చేయవలెనని ప్రజలు కోరుచున్నారో అట్టి సేవా సహాయమును వారు పూర్తిగా చేసిన పిమ్మట, మనకు సంపూర్ణ స్వాతంత్ర్యము లభించగలదు.

భారతదేశ చరిత్రలో ఇది మరపురాని మహోత్కృష్టదినము-కాని, యీ పర్యటనమును విందులతోను దీపాలంకారములతోను ఉత్సవంగా జరుపుటకు వీలులేదు. మన మంత్రులు ముండ్లకిరీటములను శిరస్సులందు ధరించుటకై వెళ్లిరి. ముఖ్యులతరఫున ప్రాతినిధ్యమువహించుగల బలమైన సంస్థయగు ముస్లిం లీగు యీ తాత్కాలిక ప్రభుత్వవర్గములో చేరలేదు-వారు మనకు రక్త సంబంధముచే సోదరులయ్యుండు వారు కూడా యీ గడ్డనుపుట్టినవారే వారు హిందువులపై కోపించియున్నను, హిందువులు మమ్ములను మోసగించారని ముస్లిం లీగువారు చెప్పుచున్నారు. అందువల్ల వారు నేడు యీ దినమును విచారకరమైన దినముగా గడపుచున్నారు హిందువులు క్రోధానికి బదులు క్రోధములను, దెబ్బకుబదులు దెబ్బయును చూపించకూడదు. వారితోకలిసి హిందువులుకూడా విచారపడకేక పోయినప్పటికి, విందులూరగించుట యైనను మానివేయవలెను. దీపాలంకారములుచేయుట గాని కడతేర ఉత్సాహప్రదర్శనములను గాని చేయరాదు. వారు ఓర్పువహించియుండవలెను.

ఇంతమంది ముసల్మానులు యీ హిందువులను తమ శత్రువులుగా భావించుటకు హిందువులుచేసిన మహాపరాధమేమిటి? ముస్లింలీగువారు హిందువులను బ్రిటిష్‌వారినికూడా ధిక్కరిస్తు ప్రత్యక్ష ప్రతిఘటనా

[2 పేజీ చూడుడు)

"ముస్లింలీగు నల్లజెండాలు జాతీయాశయ మారణచిహ్నాలు"

ముస్లింలీగుకు ఈజిప్షియను గెజెట్టు హితోపదేశం

కైరో, సెప్టెంబరు 2 ఈజిప్టులోని "యీజిప్షియను గెజెట్టు" అను పత్రిక సంపాదకీయ వ్యాసములో యిలా వ్రాసింది-

పండిత నెహ్రూగారి నాయకత్వమున భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వము నేర్పడుటవల్ల భారతదేశము సంపూర్ణ స్వాతంత్ర్యమున కాకపెట్టు ముందుకు నడచినది. ఈ తాత్కాలిక ప్రభుత్వము భారతదేశానికి ఒక నూతన రాజ్యాంగ విధానమును నిర్ణయించవలసి యున్నది కాని, దానికంటె ముందుగా మరొక ముఖ్య సమస్యను పరిష్కరింపవలసియున్నది ఈ తాత్కాలిక ప్రభుత్వమునందు ముస్లింలీగు పాల్గొనకపోవుటవల్ల ఏర్పడిన పరిస్థితులను చక్కబరచవలసియున్నది. ముస్లింలీగువారు తమ మనస్సులను మార్చుకొని చేరేయెడల వారు చేరుటకు అవకాశమిప్పుడు కూడా ఉన్నదని పండిత నెహ్రూగారు అన్నారు. జిన్నాగారి సహకారమును ఆయన వర్ణించెద రనుటకెట్టి సందేహమునులేదు. భారతదేశ స్వాతంత్ర్యసిద్ధికి బ్రిటిషు మంత్రులు తయారుచేసిన పథకమొక్క టే శరణ్యముగా నున్నది. ఆశాజనకముగా నున్నదీ అట్టిస్థితిలో ముస్లింలీగు యీ పథకమును మొదట అంగీకరించి అటుతర్వాత దానినెందుచేత తిరస్కరించినదో తెలియడంలేదు. హిందువుల ప్రాబల్యమునుచూచి ముస్లింలీగు భయపడుచున్నట్లుగా కన్పించుచున్నది. కాని, అట్టి భయమును వీలైనంత వరకు తగ్గించవలెనంటే, ముస్లింలీగుకూడా యీ తాత్కాలిక ప్రభుత్వవర్గములో ముందుగాచేరి అటుపిమ్మట ఎక్కువ ప్రాతినిధ్యమునకై పోరాడవలెను ప్రభుత్వవర్గములో నే చేతకుండా ఉండేయెడల, అందువల్ల కలిగే ప్రయోజనం ఏమీలేదు. మీదు మిక్కిలి ముసల్మానుల క్షేమలాభములకే హానికరమగును. అంతేగాక, యీ ముసల్మానులలో చాలామందిలీగులో చేరినవారుకారు. వారు కాంగ్రెసుతో చేరి పనిచేయుటకు సమ్మతించుచున్నారు.

జిన్నాగారు అవలంబించిన యీవైఖరి యొక్క ఫలితమేమనగా ఆగస్టు 16 తేదీ నుండి ఆనగా ప్రత్యక్ష ప్రతిఘటన అయిన ప్రారంభించిన నాటినుండియు హిందూ మహమ్మదీయ పోరాటములు జరుగుచున్నవి. ఇంకా అవి శాంతించేసూచనలు కన్పించుటలేదు. కొత్త తాత్కాలిక ప్రభుత్వవర్గమును అధికేపించుటకై ముస్లింలీగు నల్లజెండాలను ప్రదర్శించుచున్నది. కాని, ముస్లింలీగు ఇంకా సమాధానభావమును చూపనియెడల వారు ప్రదర్శించెడి నల్లజెండాలు భారతజాతీయాశయ మారణ చిహ్నాలు కాగలవు. ఏమైనప్పటికి యీ తాత్కాలిక ప్రభుత్వవర్గ మేర్పడుటవల్ల హిందూముహమ్మదీయ విభేద సమస్యా పరిష్కారభావ మిక బ్రిటిషు వారి బుజాలమీదనుంచి తొలగిపోయింది. ఆ భావమంతా ఇప్పుడు భారతీయుల మీదనే పడింది. కనుక, వారి దేశానికి వారే కట్టదిట్టమైన పునాదిని ఏర్పరుపవలసి యున్నారు.

ఇండియా ఆఫీసు పైజాతీయ పతాకను ప్రతిష్ఠింపప్రయత్నం

లండన్, సెప్టెంబరు 2. ఇండియా కార్యాలయముపై నేటి ఉదయము కాంగ్రెస్ త్రివర్ణ జాతీయ పతాకను ప్రతిష్ఠించు ప్రయత్నము విమ్మయ్యెను. సదరు కార్యాలయముపై పతాక నెగురవేయు ప్రయత్నము జరుగునని యెవ్వరో టెలిఫోనులో హెచ్చరించుటచేత కార్యాలయ 'కమిషనర్లు' దళము యిబ్బడి చేయబడుట చేతను, అన్ని తలుపులకద్ద కాపలావారు నియమింపబడుటచేతను ఈ ప్రయత్నము విఫలమయ్యెను. ఇండియన్ డెప్యూటీ హైకమిషనరు శ్రీ ఎమ్. కే. వెలోడీ గారితో 10 నిమిషములు మాట్లాడినమీదట కాంగ్రెస్ వాదియగు శ్రీ ఎమ్. కే. ఛుర్జీగారిని ఇండియా కార్యాలయమును వదిలివెళ్లనిచ్చిరి. విడుదలయైన వెంటనే శ్రీ ఛుర్జీగారు రాయిటర్ విలేఖరితో యిట్లుచెప్పిరి

"కాంగ్రెస్ పతాక నెగురవేయవలసినదిగా ఇండియా కార్యాలయము వారికి ఉత్తరువులు గానింపవలసినదని నేను వెంటనే పండిత జవహర్‌లాల్ నెహ్రూగారికి కేబిలువార్త పంపుచున్నాను డెప్యూటీ హైకమిషనరు నన్ను చాలా ఆదరించెను. పతాక నెగురవేయవలసినదని ఉత్తరువు లాపంగబడక పోవుటచేత దానిని నేటి ఉదయము నెగురవేయ వీలులేదని ఆయన చెప్పెను. ఇట్టి ఉత్తరువులను జారీచేయవలసినదని కోరుచు నేను పండిత నెహ్రూగారికి కేబిల్ వార్త పంపుచున్నాను

అమెరికాలో మళ్లీ సైనిక సమీకరణం

వాషింగ్టన్, సెప్టెంబరు 2 అమెరికా ప్రభుత్వం మళ్లీ సైనిక సమీకరణం ప్రారంభించింది. మొదటివాయిదాలో 19-29 ఏండ్ల మధ్య వయస్సు వుండే యువకులను 25 వేల మందిని చేర్చుకోవడానికి ఉద్దేశించారు

'ఆకలి, లేములుఉండగా ప్రపంచశాంతి కల్ల'

ప్రపంచఆహారసమావేశంలో ప్రసంగాలు

కోపెన్‌హాగెన్, సెప్టెంబర్ 2. మిత్రరాజ్యాల ఆహార, వ్యవసాయ వ్యవస్థ యాజమాన్యాన ప్రపంచ ఆహార సమావేశం ఇవ్వాళ ఇక్కడ ప్రారంభమైనది. డెన్మార్కురాజు క్రిస్టియన్ ప్రారంభోత్సవం జరిపాడు. పరస్పరం అవగాహన చేసుకొని ప్రవర్తిస్తే ఆకలి లేములతో బాధపడుతున్న వారికి సహాయం చేయడానికి మార్గాలు కనపడతాయని ఆశతడన్నాడు.

ఆ వ్యవస్థ ప్రధాన కార్యదర్శి సర్ జాన్ బాయిడ్ ఉపన్యసిస్తూ మానవజాతికాన్ని ఆకలిబాధనుంచి తప్పించడానికి తోడ్పడడం ద్వారా ఈ సమావేశంలో పాల్గొంటున్న 24 రాజ్యాలవారు శాంతిసంరక్షణకూ, ప్రపంచ సౌభాగ్యానికీ దోహదమిస్తున్నారన్నాడు.

డెన్మార్కు విదేశాంగమంత్రి గుస్తావ్ రామూస్సెన్ తమదేశం తరఫున ప్రతినిధులకు స్వాగత మిచ్చాడు ప్రపంచ జనాభాలో బహుళ సంఖ్యాకులు ఆకలికల్ల, ఆధియంకల్లా బాధపడుతూంటే శాంతినీ, సాంఘిక వ్యవస్థనూ పరిరక్షించడం దుస్సాధ్యమన్నాడు.

తర్వాత సర్ జాన్ బాయిడ్ ఓర్ సమావేశం తాలూకు ప్రథమ మహాసభను ప్రారంభించాడు.

ఆస్ట్రేలియా, చిలీ, చైనా, చెకస్లావాకియా, ఫ్రాన్స్, భారతదేశం, నార్వే, హాలెండు, దక్షిణాఫ్రికా, బ్రిటన్, అమెరికాల ప్రతినిధులతో ఒక నామినేషన్ల కమిటీ ఉండాలని కార్యనిర్వాహక సంఘం ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది. తర్వాత సభ వాయిదాపడింది

బ్రహ్మాండమైన బంగీ ఇప్పుడే విప్పబడింది
పెండ్లిండ్ల చీరెలు
రకరకాలవి ఏరికోరి తెచ్చినవి
బొంబాయి
బెనారెస్
బంగుళూరు
బంగాలు
నుంచి తెచ్చినవి.
ఎంబ్రాయిడరు చేసిన వాయిల్ చీరలుకూడ ప్రదర్శింపబడుచున్నవి.
బెనారెస్ శారీ మ్యూజియం,
191, మౌంట్ రోడ్డు, మద్రాసు.
ఫోన్ నెం. 8012 టెలిగ్రాములు "Fashion".



ప్లాంటర్స్ హైగ్రోన్
నీలగిరి టీ త్రాగండి
ది ప్లాంటర్స్ కంపెనీ లిమిటెడ్
కూనూరు, నీలగిరి, యిండియా

గంటల పంచాంగం

వ్యయ సం॥ భాద్రపద శు॥ అష్టమి
1946 సం॥ సెప్టెంబరు 4 బుధవారం
బు॥ అష్టమి ప 9-36 జ్యే రా 9-55 వ.
శు॥ నవమి సెప్టెంబరు 5 గురువారం
గు॥ నవమి ప 12-3 మూ రా 12-48 వర్జ్యం
రా 11-0 ల 12-48 వ.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ భాద్రపద శు॥ అష్టమి
బుధవారము

పోలీసు శాఖ

పోలీసు శాఖకు ప్రభుత్వము కోరిన మొత్తము విషయమై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భమున, ఆ శాఖనుగురించి సభ్యులు వివిధమైన సూచనలు, విమర్శలు చేసిరి. వీటిలో కొన్ని సవ్యమైనవి గనూ, కొన్ని అతిశయోక్తిగనూ, కనుపడక మానవు కాని ప్రభుత్వ పరిపాలనా నిర్వహణకు పోలీసు బలముతో నిమిత్తము లేదని ఎవరు సూచింపలేదు. తమ విధ్యుక్త ధర్మ నిర్వహణలో పోలీసులు కొన్ని సమయములందు పరిమితిని దాటి ప్రవర్తించిరని, ప్రవర్తించుచున్నారన్న అంశమే విమర్శలందు ప్రాధాన్యత వహించినది.

"ప్రభుత్వము పోలీసులు భిన్నమని ప్రజ లభిప్రాయ పడకూడదు. పరిపాలనకు సంబంధించినంతవరకు, ఈ రెండునూ ఒకటే. అయితే ఎప్పుడైన పోలీసులు పొరపాట్లు చేసిన వాటినిగురించి విచారణ జరుగును" అని విమర్శలకు సమాధాన మిచ్చు చూ ప్రధాని ప్రకాశంగారు తెలిపిరి. ప్రభుత్వములో పోలీసుశాఖ ఒక విభాగమగుటవల్లనే పోలీసు చర్యలకు కూడ ప్రభుత్వమును విమర్శించుట జరిగినది. విమర్శకులు కోరినదికూడ "పొరబాట్లు" చేసిన వారిని విచారించమని తప్ప వేరు కాదనే మా అభిప్రాయము. పోలీసు బలము లేనిదే ప్రభుత్వ పరిపాలన అమలు జరుగదనీ, శాంతి భద్రతల రక్షణ ఉండదని ప్రతి వ్యక్తియునూ అంగీకరించును

అందువల్లనే కొందరు తమ పార్టీ ప్రాబల్యమును హెచ్చుచేసికొనుటకు, అనవసర అశాంతిని అలజడిని లేవతీయుచున్నారని, వారి విషయమున ప్రభుత్వము కఠినచర్య లవలంబించవలసియున్నదని (అవలంబించినపుడు) ప్రధాని చెప్పినప్పుడు వారి నందరూ సమర్థించిరి.

1942 సం॥లో ఉద్యమమునందు అపచారము చేసిన పోలీసులను శిక్షింపవలెనను పట్టుబట్టెడివారు కూడ ఈ అంశమును అంగీకరించెదరు. ప్రస్తుత మంత్రివర్గములో నున్నవారు, వారి అనుయాయులు ఆగస్టు ఉద్యమ సందర్భమున నిర్బంధమున ఉంచబడిన వారే వారిప్పుడు పోలీసుశాఖను సమర్థించుచూ, దానికి చెందిన ఉద్యోగులు తమ భవిష్యత్తునుగురించి భయపడ నవసరము లేదని తెలుపుటవలన పై సంగతి ధ్రువపడుచున్నది.

కాని 1942 సం॥ ఆగస్టు ఉద్యమము అప్పటి పోలీసుల ప్రవర్తననుగురించి ప్రధాని చెప్పినది గమనింపవలసి యున్నది అపుడధికారములో నున్న ప్రభుత్వము తన స్థానమును నిలువ దొక్కుకొనుటకు అత్యాచారములు చేసిరనీ, అట్టివి ప్రజలు కూడ చేసిరనీ ప్రధాని తెలిపెను. దీని నెవరూ కాదనకపోవచ్చును. అయితే తాము చేసిన కార్యములకు ప్రజలు శిక్ష అనుభవించిరి కాని పోలీసులు అనుభవింపలేదు. కేవలము అరెస్టులు చేసినందుకు, విచారించి శిక్ష వేసినందుకు జరిమానాలు వేసినందుకు ఉద్యోగులపైన చర్య తీసికొనకమని ఎవరూ కోరుటలేదు. "గ్రామములు మొత్తమును నాశనము చేసి, దారుణహత్యలు చేసినవారి" విషయమునే విచారణ జరుపవలెనని కోరుచున్నారు వారు కోరునది అమలులోనున్న రాజ్యాంగమునను సరించి సామాన్యపౌరహక్కులకు భంగము కలిగించిరా లేదా అనునది విచారింపమని మాత్రము. ప్రధాని అన్నట్లు, "పోలీసులు వారి ఉన్నతోధికుల ఆజ్ఞలననుసరించి ప్రవర్తించి"న ఆ ఆజ్ఞలు ఎంతవరకు సవ్యమైనవి అనునది కూడ తెలిసికొనవలెను. అసలు అత్యాచారములకన్న ఈ విధమైన ఆజ్ఞలు గర్హ్యములు. "జరిగిన నష్టమునకు, పరిహారమునకు, అడ్డయిజరు ప్రభుత్వమును గాని, బ్రిటిషు ప్రభుత్వమునుగాని బాధ్యత వహించమని కాంగ్రెస్ పార్టీ కోరగలదా? అది పెద్ద రాజ్యాంగసమస్యను లేవదీయగలదు. దానిని చాలా జాగ్రత్తగ ఆలోచించి నిర్ణయింపవలెను" అని ప్రధాని చెప్పెను. ఆగస్టు ఉద్యమ సందర్భమున భారతీయులకు జరిగిన నష్టపరిహారమునుగురించి బ్రిటను భారతదేశములు పరిష్కరించవలసిన సమస్య అయినట్లయితే ఇదిఇపుడు తేలఫలసినదికాదు. కాని ప్రస్తుతము రాష్ట్ర శాసనసభ్యులు తదితరులు మంత్రివర్గము నడిగెడిది సామాన్య పౌరహక్కులకు భంగము కలిగించి, తమ ధర్మమునకు మించి ప్రవర్తించినవారి సంగతేమి అన్నదే? కొందరి ఉద్యోగుల సంగతే కాని పోలీసు శాఖ అంతను గురించి కాదు. శ్రీ కాళేశ్వరరావు పంతులు గారి ప్రశ్న దీనిని విస్పష్టము చేసినది. ప్రధాని ప్రత్యుత్తరము దానికి సంతృప్తికరము గనే యున్నది. అంతకుమించి ఈ సమస్యను ఎక్కువచేయ నవసరము లేదు. పూర్వము కూడ ఇట్లు తెలిపియుండిరి కాని ఏమీ జరుగలేదు. శ్రీ యానాదయ్యగారి మరణము గురించి ఇంతవరకు విచారణ జరుగక పోవుట విషాదకరము. సమష్టి జరిమానాలను తిరిగి వాపసుచేసినట్లే, నష్టపరిహారమును కూడ రాష్ట్రప్రభుత్వమే ఇవ్వవచ్చును. కొన్ని రాష్ట్ర ప్రభుత్వము లిదివరకే ఇచ్చియున్నవి. ఇది భారతదేశమునకు బ్రిటనుకు సంబంధించిన అంశము కాదు.

ఇంతకు పూర్వము అధికారములో నున్న ప్రభుత్వము పరాయి దగుటచేత, పోలీసులకు, ప్రజకు అడ్డంకు లెక్కువ ఉంటూ వచ్చినవి. ప్రభుత్వము మారుటతో అది కూడ మారవచ్చును "పోలీసు ఉద్యోగి తాను ప్రజాసేవకుడ నని గ్రహించవలెనని" ప్రధాని చెప్పెను. ఆ భావము పెంపొందుటకు మంత్రివర్గము ప్రయత్నించు నమటకు సందేహములేదు. దీనికి పోలీసు ఉద్యోగములకు తీసికొనబడు వారి సంస్కృతిని కూడ గమనింపవలసియున్నది. విద్యకు ప్రధాన స్థాన మివ్వక, కేవలము శరీర సౌష్ఠవమునే చూచి ఉద్యోగములిచ్చుటచేతనూ, వేతనములు తక్కువగ నుండుటచేతనూ, మంచి దృక్పథము గలవారు ఈ ఉద్యోగములకు వచ్చుటలేదు. కవాతుతోబాటు కొంత సాంఘిక మానసిక శిక్షణ కూడ నిచ్చుట అవసరము. మంత్రివర్గము, వేతనముల హెచ్చించుటతోబాటు ఈ అంశమును కూడ గమనించెదరు గాక యని కోరుచున్నాము.

బొంబాయి అల్లరులు

1 వ పేజి తరువాయి

70 వరకూ పెరిగిపోయినది. గాయపడిన వారు 250 మంది

వివిధ ప్రాంతములలో పోలీసువారు 12 దఫాలు కాల్పులు చేయవలసివచ్చినది చిన్నచిన్న దుకాణాలు ఘటూరు ఒక డజను దుకాణములను లూటీ చేసినారు దుష్టులనీ, శాంతికి భంగము కలిగించేవారనే అనుమానము మీద 500 మందిని అరెస్టు చేసినారు.

రక్షకభటులు, సైనికులు, వీధి, వీధి తిరిగి ఇలాంటివారి కోసరము వెతుకుతూ ఉన్నారు పోలీసులు, సైనికులు ఎక్కువగా గస్తీ తిరుగుతూ ఉన్నారు.

శాంతి చాలా ప్రొద్దుపోయిన తరువాత అల్లరులు జరిగిన ప్రాంతములలో ఒక మూల నోపెసంచులు గిడ్డంగి నిప్పంటుకున్నవి. నిప్పు చల్లార్చే కార్యాలేమను యంత్రాలు ఫధ్నాలును రెండు గంటలు పనిచేసి మంటలు పూర్తి కలిగినవి. ప్రాణ నష్టము మాత్రము ఏమీలేదు.

బొంబాయి ప్రభుత్వ ప్రచురణశాఖ జారీచేసిన ప్రకటనవల్ల కర్ఫ్యూను రద్దు గంటలనుంచి రాత్రి 9 గంటల వరకు పగటిపూట కత్తిపోట్లకు గురియై మరణించినవారు 15 మంది అనీ, గాయపడినవారు 57 మంది అనీ తెలియవచ్చినది.

జె. జె. హాస్పిటల్‌కు వచ్చిన కేసులను పరిశీలించగా ఇలాంటివాటికి గురిఅయిన వారు ఎక్కువ కాశ్మీరులూ, ఏరాజకీయములతో నూ సంబంధము లేనట్టి మధ్యతరగతివారనీ తెలుస్తూ వుంది.

ఆరు బుట్టలను మోసుకుపోతూ ఉన్న వారిని పోలీసులు పిలచేసి ఆ బుట్టలను శోధించగా పైన తమలపాకులు, లోపల పెద్దపెద్ద బాకులూ రెండుబుట్టల్లోనూ, మిగతా వాలిగింటిలోనూ సోడాబుడ్డీలూ ఉన్నవి. పోలీసులు వీటిని స్వాధీనంచేసుకొని మోసుకుపోతూ ఉన్నవారిని అరెస్టుచేసినారు. ఇదేవిధముగా అల్లరులు ప్రజ్వరిల్లిన ప్రాంతములలో లారీల్లో పోతూఉన్న పదిమందిని అరెస్టుచేసినారు.

కార్నాక్ బందర్ స్టేషనులో పడిఉన్న 24 కత్తులపార్శిళ్లను పోలీసువారు స్వాధీనము చేసుకొనినారు ఇవి పంజాబునుంచి దిగుమతి అయినట్లు కనిపిస్తుంది. గతవారం ఇదేవిధముగా మూడుస్టేషన్‌లలో శోధన జరిపి 96 పెట్టెలను పోలీసులు స్వాధీనముచేసుకొనినారు

ఈ కారణము రైల్వే అధికారులు పార్సిల్సును వచ్చినవారి ముందు బద్దలు కొట్టి సామానులను బట్టాబదాచేస్తూ ఉన్నారు.

ముస్లింలీగు కార్యదర్శి ఆదేశానుసారము ముస్లీములు తమఇండ్లమీదనూ, తమకు వీలు అయిన స్థలములలోనూ నల్లజెండాలను ప్రతిష్ఠించినారు.

ఇతరచోట్ల ప్రదర్శనములు

బెజవాడ: బియాఖత్ అలీఖాన్ ఉత్తరువుల ననుసరించి ఇక్కడ ముస్లింలు నల్లజెండాలప్రతిష్ఠించినారు కేంద్రంలో శాశ్వతిక ప్రభుత్వ ఏర్పడినందుకు తమ అసమ్మతిని తెలిపారు. ఎలాంటి అల్లరులూ జరుగలేదు. కాంగ్రెసువారు త్రివర్ణపతాకముల నెగురవేసి తమ సంతోషమును వెలిబుచ్చినారు. ఇదేవిధముగా బందరు, ఏలూరులలోకూడా జరిగినట్లు ఇక్కడకు వార్తలువచ్చినవి.

కడప: కడపలో ముస్లిం లీగ్‌వారు బహిరంగసభ, ఊరేగింపు జరుపుటకు సన్నాహాలు చేయుచుండగా కడపజిల్లా డివిజనల్ మేజస్ట్రేటు పి నరసింగరావుగారు 144 వ సెక్షన్ అమలు జరిపినారు.

నెల్లూరు: నిన్న నెల్లూరులో మహమ్మదీయుల నల్లజండాలను, హిందువులు కాంగ్రెసు పతాకలను, హిందూమహాసభవారు తమ పతాకాలను ఎగురవేసిరి. భయమువల్ల కొన్ని హిందూదుకాణములు మూసివేయబడెను. మహమ్మదీయ దుకాణము తెరిచియుంచబడెను మధ్యాహ్న సమయమున మహమ్మదీయులు కొన్ని జాతీయపతాకలను తీసివేసిరని, హిందువులు నల్లజండాలను తీసివేసిరని చెప్పబడుచున్నది. వెంటనే పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ప్రత్యక్షమై అల్లరులు, ఉపద్రవము జరగకుండా చేసెను. గత రాత్రి ఈ సందర్భమున ప్రజలకు భీతిగొల్పు పదంతులు వ్యాపింప చేయబడెను ఇద్దరు అరెస్టుకాబడిరి. పోలీసు సూపరింటెండెంటు, డెప్టీ సూపరింటెండెంటు చురుకుగా గస్తీ తిరిగిరి. ప్రతి 20 గజములకు ఒక రక్షకభటుని నియమించియున్నారు. గత సాయంకాలము కాంగ్రెసువారు శాంతియుతముగా సభ జరిపిరి

స్వ వి.

లాహోరు, ఢిల్లీ, అలహాబాద్, ఆగ్రా, కలకత్తా మొదలైన నగరములలోనూ ఇలాంటి ప్రదర్శనలు జరిగినవి. అంతటా శాంతంగానే జరిగిపోయినవి. కలకత్తాలో మాత్రం ఉదయం కాసేపు రాళ్లు రువ్వడము జరిగినది ఒకరిని పొడిచివేసినారు. సాయంత్ర కవాతులు నగరవీధులలో తిరుగుతూ ఉన్నవి. ప్రొద్దుగూకేవరకూ మరే లాంటి అల్లరులూ జరుగలేదు.

కొత్తప్రభుత్వం

ఇండియా అసాధారణ గెజెట్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3 ఈరోజు సాయంత్రం వెలువడిన ఇండియా అసాధారణ గెజెట్టు యీవిధంగా ప్రకటించింది 1 పండిట్ నెహ్రూ 2. సర్దార్ పటేల్ 3. శ్రీ రాజేంద్ర ప్రసాద్ 4. ఆసఫాలీ 5. శ్రీ శరత్ చంద్రబోస్ 6. శ్రీ జగ్ జీవన్ రామ్ 7. సయ్యద్ ఆలీ జహీర్ గార్లను సార్వభౌముడు ఇండియా గవర్నర్ జనరల్ కార్యవర్గ సభ్యులుగా నియమించడానికి అంగీకరించినందున ఈ 'అనరబుల్' సభ్యులందరూ నేటి మధ్యాహ్నం నుంచీ అధికార నిర్వహణ బాధ్యతను స్వీకరిస్తున్నారు.

నెహ్రూకు ఉపాధ్యక్షపదవి

వైస్రాయి వేవెల్ ప్రకటన

ఇదే తేదీన హిజ్ ఎక్సలెన్సీ గవర్నర్ జనరల్ ఈకింది ప్రకటన కూడా చేస్తున్నాడు

"1935-ఇండియా ప్రభుత్వచట్టంలోని 38 వ సెక్షను ననుసరించి (ఇదే చట్టంలోని 9 వ షెడ్యూలులో పొందుపరచిన ప్రకారం) ఆర్చిబాల్డ్ పర్సివాల్ వేకాంట్ వేవెల్ అనే నేను శాశ్వతిక ప్రభుత్వసభ్యుడైన ఆనరబుల్ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, (ఎం. ఏ. బారిస్టర్-ఎట్-లా) గారిని శాశ్వతిక ప్రభుత్వానికి ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నాను."

ఒక అధికార ప్రకటన ఈ విధంగా తెలియజేస్తున్నది "ఇండియా గవర్నర్ జనరల్ కార్యవర్గ సభ్యత్వాలను ఈసాయంత్రం (1946 సెప్టెం 2) సర్ క్లాడీ అకిన్లెక్, సర్ అక్బర్ హైదరీ, సర్ ఆర్థర్ హాగ్, సర్ జార్జిస్పెక్స్, సర్ ఎరిక్ కాన్రాడ్ స్మిత్, సర్ గురుబాక్ష్ చెహల్, సర్ రాబర్ట్ హచిన్స్, సర్ ఎరిక్ కోట్స్ గారలు ఖాళీచేశారు."

సర్వసేనాని కార్యాలయం: పండిట్ నెహ్రూ తనిఖీ

కమిటీ సభ్యులతో సమాలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 శాశ్వతిక రక్షణశాఖ సభ్యుడినవోదాలో పండిట్ నెహ్రూ ఈ సాయంత్రం ప్రధాన సైనిక కార్యాలయాన్ని దర్శించాడు. రక్షణ శాఖ శాశ్వతిక కార్యదర్శి జి. ఎస్ భాల్లాగారు పండిట్ నెహ్రూను ఇండియా సర్వసేనాని కార్యాలయానికి తీసుకు వెళ్లాడు. ఈ కార్యాలయానికి వెలుపలే డెప్యూటీ సర్వసేనాని లెఫ్టినెంటు సర్ ఆర్థర్ స్మిత్‌కు నెహ్రూను పరిచయం చేయడం జరిగింది.

ఇండియా సర్వసేనాని కమిటీ సభ్యులైన వైస్ అడ్మిరల్ సర్ జఫరీమైల్స్ ('రాయల్ ఇండియన్ నేవీ' ఫ్లాగ్ ఆఫీసర్) లెఫ్టినెంట్ జనరల్ సర్ కెన్నెత్ లాక్ (ఆక్టింగ్ ప్రిన్సిపాల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), మహమ్మదాలీ. (యుద్ధ సప్లయిల ఆర్థిక సలహాదారు), ఏర్ వైస్ మార్షల్ ఇ. జి. కింగ్స్‌టన్ మెక్‌లో యాస్త్రీ (ఆక్టింగ్ ఏర్ ఆఫీసర్ ప్రధానాధికారి) గార్లను కూడా నెహ్రూ కలుసుకున్నాడు.

డెప్యూటీ సర్వసేనానితోనూ, సర్వసేనాని కమిటీసభ్యులతోనూ కొత్త రక్షణ శాఖ అనుసరించవలసిన వ్యవహార విధానాన్ని గురించి పండిట్ నెహ్రూ చర్చించాడు. లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్థర్ స్మిత్, సర్వసేనాని, కమిటీసభ్యులు వెంటనే 'వార్ రూమ్'ను, 'కాయంట్ ఆపరేషన్స్ రూమ్'ను నెహ్రూ తనిఖీ చేశాడు.

రక్షణశాఖా సభ్యుడిగదిలో నెహ్రూకు తేనీటి విందుచేశారు ఈ గదిని త్వరలో సర్దార్ బలదేవ్ సింగ్ గారు ఆక్రమిస్తారు

నెహ్రూ వివరణ

1 వ పేజి తరువాయి

హానిచేయాలనే ఉద్దేశంతో సాగించరు. ఏ మతానికి చెందిన హైదరైనప్పటికీ, ఏ తెగకు చెందినవారైనప్పటికీ, భారతదేశంలోని ఏ రాష్ట్రంలో, ఏ ప్రాంతంలోవున్నప్పటికీ భారతీయులకేమానికే భారతీయులు తప్పక పనిచేస్తారు.

భారతదేశంలో బిరుదులు ఇచ్చే ఆచారం అంతమవుతుందని ఆశిస్తున్నాను వ్యక్తులు ఈ బిరుదును తమ పేర్లచివర తగిలించుకోవడం మొదటినుంచికూడా అవమానకరంగానే నాకు తోస్తుండేది. ఏ సారస్వత ప్రావీణ్యానికి సంబంధించిన బిరుదు, ఏ వృత్తి, యోగ్యతను సూచించే బిరుదో అయితే ఫరవాలేదు, అది వేరే విషయం బిరుదులు ఇవ్వడమన్నది ఒక పాతకాలపు చిహ్నం - ప్రపంచం ఈ పద్ధతిని వదలివేస్తున్నదనే నా అభిప్రాయం అందువల్ల మీరు మమ్ముల్ని అనరబుల్ అనే బిరుదుతో పిలిచినా, పిలవకపోయిన భారత ప్రజలకు మేము ముఖ్యసేవకులమే అవుతాము ఈ అంశాన్ని విస్మరించిన ఉత్తరక్షణంలోనే, నిర్వహించవలసినపనికి మేము అనర్హులమ, అయోగ్యులమూ అవుతాము.

భారతదేశాన్ని మేము వెయ్యి కళ్లతో వెయ్యి చెవులతో కనిపెట్టి వుంటాము. న్యూఢిల్లీలో పెద్దపెద్ద భవనాలలో వుంటున్న ప్రజల అభిప్రాయం, వైఖరి ఎలావున్నదనే కాకుండా, గ్రామవాసులు, ఫ్యాక్టరీ కార్మికుల అభిప్రాయం ఎలావున్నదో కూడా మేము తెలుసుకుంటాము.

ఏది ఎలాగైనప్పటికీ ఆచరణయోగ్యమైన దృక్పథం అవసరం. మన లక్ష్యం ఏది? స్వాతంత్ర్యమే కదా? దాని స్వాతంత్ర్యమే ఉన్నత ప్రమాణాలను సాధించాలి కదా? దాని 40 కోట్లమంది ప్రజలకు ఆహారాన్ని, దుస్తులను, గృహవసతిని, విద్యాసౌకర్యాన్ని ఉత్తమమైన ఆరోగ్య, పారిశుధ్యపరిస్థితులను కలిగించాలనే లక్ష్యంగా పెట్టుకుంటున్నాము. ఈ నిర్దిష్ట వైఖరిలో సమస్యను పరిష్కరింపబూనుకున్నట్లయితే, ఈ విశాల సమస్య మరికొంత నిర్దిష్టంగా మనకు స్పష్టపడుతుంది. అప్పుడు దాన్ని పంచవర్ష ప్రణాళికగానో, దశవర్ష ప్రణాళికగానో పరిమితం చేయవచ్చు. ఇంతే ఆహారాన్ని ఉత్పత్తిచేయాలి, ఇన్ని దుస్తులు తయారుకావాలి, ఈపాటి విద్యా సౌకర్యాలు, గృహసౌకర్యాలు వుండాలి అని స్పష్టమైన కొన్ని లక్ష్యాలతో మనం పని చేయవచ్చు. ప్రభుత్వం మారింది కాబట్టి ప్రతిదాన్ని మనం సాధించవలసినంతటి జరిగేపనికాదు. మనం కోరుకున్నంత మాత్రాన ప్రతిదీ మనకు లభ్యంకాదు.

తమ తమ శాఖలపై అధికారాన్ని స్వీకరించడానికి నా సహచరులలో చాలామంది రాలేకపోయినారు. కొంతమంది అస్వస్థతవల్ల, మరికొందరు మరి కొన్ని కారణాలవల్లా రాలేదు. ఇందువల్ల కొంత వికృతపరిస్థితి ఏర్పడింది. వికృతమంటే ఏమైనమ్మంటారేమో. నేను విదేశీ వ్యవహారాల శాఖను, కామన్వెల్త్ సంబంధాల శాఖను తీసుకోవలసింది. కాని ప్రస్తుతం 10 రోజులపాటు, నేడు హాజరు కాని మిగతా సభ్యుల శాఖలపైన కూడా నేనే అధ్వర్యం వహించవలసి వచ్చింది. ఈవిధంగా సంక్రమించిన విరక్తుణ, ఆర్థిక శాఖలు; వీటినిగురించి నాకు అసలే తెలియదు. వాణిజ్య, ఆరోగ్య, విద్యాశాఖలూ, పరిశ్రమల పన్నులశాఖ ఇదినిజంగా విచిత్రమైన శాఖా సమ్మేళనమే. ఆర్థికశాఖా సభ్యుడిగదిలో నేడు పెద్దపెద్ద ఆర్థిక విషయాలను గురించి చర్చించాను కామన్వెల్త్‌శాఖకు వెళ్లి కామన్వెల్త్ వ్యవహారాలను గురించి చర్చించాను. తర్వాత అపరాహ్నం విదేశీ వ్యవహారాల శాఖకువెళ్లి, ఒక గంటసేపు గడిపి చాలా విషయాలు తెలుసుకున్నాను చివరకు రక్షణశాఖకు వెళ్లాను. భారతదేశంలోని యుద్ధశాఖకు సంబంధించిన వివిధ విషయాలను అర్థం చేసుకోడానికి ప్రయత్నించాను కాబట్టి, ఇవ్వాళ రకరకాల పాఠాలు నేర్చుకున్నానన్నమాట. రేపో, ఎల్లుండో ఆరోగ్య, విద్యా వాణిజ్య, పరిశ్రమలు, పన్నులు శాఖలను కూడా చూడ్డానికి వస్తున్నాను ఏ ఇతర ప్రయోజనం వున్నా లేకపోయినా నాకు నేను పాఠాలు నేర్చుకోడానికి మాత్రమే ఇదంతా ఉపయోగపడుతుంది

నాపని విదేశ, కామన్వెల్తు వ్యవహారాల శాఖపై అధ్వర్యం వహించడమేనాముఖ్యమైనపని మేము చేసే ప్రతి పనికీ మా మంత్రివర్గమంతా బాధ్యతవహిస్తుంది. ఇప్పటివరకువివిధశాఖలు విడివిడిగా జేనికదిగా పనిచేయడమే ఆచారం. ఏ శాఖకు ఆ శాఖగా వెళ్లి వైస్రాయికి నివేదించుటనే పద్ధతి వుండేది. ఎప్పుడైనా, ఏదైనా సంఘర్షణ యేర్పడినా ఒక విషయాన్ని గురించి అందరూ ఆలోచించవలసివచ్చినా, వైస్రాయి కార్యవర్గంలో దాన్ని గురించి చర్చించడం రివాజు కాని మామూలు పరిస్థితులలో ఏశాఖకుఆ శాఖే విడివిడిగా పనిచేస్తుండేది.

విప్లవాత్మక సంప్రదాయాలతో శక్తివంతమైన ఒకసంస్థను చెందిన కొందరు ప్రతినిధులు, ఇప్పటివరకు స్థిరప్రభుత్వాన్ని ప్రతిఘటించిన ప్రతినిధులు ఇప్పటున ఆ జడప్రభుత్వంతోనె సన్నిపాత పంథాలో సహకారానికి దిగడం విచిత్రంగా చూడడం సహజమే. ఈవిధంగా సహకారానికి దిగడంలో హాస్యంగా పరిగణించవలసిన అంశాలూ వున్నవి; కష్టభూయిష్టమైన అంశాలూ వున్నవి.

భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యాన్ని సాధించాలనే లక్ష్యంతోనే మేము ఇందులో చేరుతున్నాము దీన్ని సహకారం ద్వారా సాధిద్దామనికూడా కోరుతున్నాము. దాన్ని శాంతియుతంగా, సహకార ధోరణిలో సమకూర్చ గలిగినట్లయితే, అది విశేషమే. ముమ్ముందు ఏమిజరిగేదిభవిష్యత్తే తేల్చగలదు. నిశ్వాసబలం వుండబట్టే ఈపనికి మేము దిగాము. పైనచెప్పిన పద్ధతులలో నడుస్తాము"

భారతదేశమునందలి అన్నివర్గముల సహకారమును కాంక్షిస్తు పండిట్ నెహ్రూ ఇల్లా అన్నాడు. "మనం అందరం ఇక్కడే ఉండబోతున్నాం. ఒకరిమీద ఒకరికి కోపం రావచ్చును కాని మనం కలసి ఉండాలి. కలసి పనిచేయాలి ఒకరితో ఒకరు సహకారం చేయాలి అది సుస్పష్టమే. కనుక మనం ఆ విశాలతరంగంలో సహకారాన్ని సాధించాలి అందుకు సర్వవిధాలా ప్రయత్నం చేయాలి. ప్రధానమైన స్వాతంత్ర్య సమస్య అలా ఉండగా, మనం పరిష్కరించవలసిన పెద్ద సమస్యలు, ముఖ్యమైన సమస్యలు ఎన్నో ఉన్నాయి. వాటి పరిష్కారానికి అందరూ సమష్టిగా కృషిచేయాలి. అందుకు అందరి సహకారం అవసరం. ఇతర సమస్యలు- కావాలిస్తే మీరు వాటిని ఆర్థిక సమస్యలనండి-అన్నీ ఒకదానికొకటి సంబంధించినవి వాటి ప్రాధాన్యం చాలా ఎక్కువ నల్లభైకోట్ల ప్రజల జీవిత ప్రమాణమును హెచ్చించుటట్లు. ఇదే అసలు సమస్య. ఈదృష్టితోనే మనం వివిధ సమస్యలా పరిశీలించాలి.

భారత ప్రజానీకముతో సన్నిహిత సంబంధము ఉంచుకోవాలి. కనుక పత్రికల వారితో నూ ఇక మీదట ఎక్కువ సన్నిహిత సంబంధం పెట్టుకోవాలి వెనుకటలాగానే ఇక ముందు కూడా వారిని బహిరంగ సభల్లో కలుసుకుంటూ ఉంటాం. కాని మూలలో కొంత మందికి ఇలాంటి వాటికి వ్యవధి ఉండక పోవచ్చును. అయినా మేము వారి దగ్గరకు పోయి నివేదించుకోవాలి. మీరు మా పేర్లకు గౌరవనీయులైన అనే గౌరవభావాలు తగిలించినా మేం వారి సేవకులమే

దీర్ఘకాలం ఢిల్లీలో ఉండటం వల్ల ఎలాంటి మార్పువస్తుందో నాకు తెలియదు కాని నా అనుభవం ఏమంటే, దీర్ఘ ఢిల్లీ వుకావుమవల్ల మనుష్యుల్లో కొంత స్తబ్ధత యేర్పడుతుంది. శారీరకంగా కొంత దౌర్బల్యం యేర్పడుతుంది మానసికంగా కూడా నీరసిస్తారు అలా మాలో మార్పువచ్చినా రావచ్చు; కాని అట్టిదేమీ జరుగదని ఆశిస్తున్నాను.

ఇంతవరకూ న్యూఢిల్లీ భారతదేశంలో ప్రత్యేకంగా, దేశంతో సంబంధం లేకుండా ఉంటున్నది ఈనగరంలో భారతీయ మేధావులు, ప్రముఖులు చాలామంది ఉన్నా అది భారతదేశమునకు ప్రాతినిధ్యం వహించలేకుండా ఉంది.

ఈ న్యూఢిల్లీ వాతావరణమును ఎంతవరకు మార్చవచ్చు? ఆ వాతావరణాన్ని అసలు భారదేశ వాతావరణంలో పరిచేయవచ్చా? ప్రస్తుతం నాకు తెలియదు కాని అట్టిమార్పు తీసుకురావాలి అందుకు అందరి ప్రయత్నం చేయాలి.

"న్యూఢిల్లీ మారినా మారకపోయినా మనం మాత్రం సువిశాలభారతదేశం గురించి పట్నాలలోనికగ్రామాలను పల్లెలలోనికిపోలనుగురించి ఆలోచించుకోవాలి మాది ప్రజాప్రభుత్వం అయితే ప్రజలను మాతో తీసుకుపోవాలి ప్రజల సద్భావం లేనివారి మేలుకోసమైనా మేం పనిచేయలేం అంచేత ప్రజలతో ప్రత్యక్షంగానూ, పత్రికలద్వారానూ, ఇతర విధాలనూ సన్నిహిత సంబంధం ఏర్పరచుకోవడం అవసరం. బ్రాడ్‌కాస్టు ప్రసంగాలద్వారా ప్రజలను కలుసుకోవచ్చు. ఆపరికరాన్ని మేం వినియోగిస్తాం. కాని దురదృష్టవశాత్తూ రేడియో బాగా వృద్ధికాలేదు. శాస్త్రీ చెందలేదు. రేడియో నివేదికలు చాలాతక్కువమంది వాడైనా పత్రికలు చదివేవారే. అయినా మనప్రజలను, బాహ్యప్రపంచాన్ని చేరడానికి దాన్ని వినియోగించుకొంటాం"

పండిట్ నెహ్రూకు ఇరుపైపులా మిగతా 6 గురూ కూర్చొని ఉన్నారు. నెహ్రూముందు హిందుస్తానీలో మాట్లాడాడు. విదేశీ పత్రికా విలేఖరులకుగాను ఆయే తిరిగి ఇంగ్లీషులో చెప్పాడు.

గాంధిజీ ప్రసంగం

(1-వ పేజి తరువాయి)

చర్యలను జరపగోరుచున్నారు. ముస్లింలీగు రెండు గుర్రాలమీద ఒక్కమారుగా స్వారీ చేయజాలదు. ముస్లింలీగు బ్రిటిష్‌వారితో నాకో ఆపరేమను చేసేయెడల మనలో మనమందరము పరస్పర సహకారము కలవారమై యుండవలెనని అర్థమగుచున్నది సాటి సోదరులతో కలహించుట కట్లు విలసను ఇస్లాంమతో పజేశము, నాకు బాగా తెలియును. ఇస్లాం మతము సోదరులతో కలహించవచ్చునని బోధింపలేదు. దక్షిణాఫ్రికాలో మహమ్మదీయ సోదరులతో నేను కలిసిమెలిసి నివసించితిని

మహమ్మదీయులతో పొత్తు విడనాడు కొని బ్రిటిషువారితో కాంగ్రెసు నేస్తము చేయజాలదు కాంగ్రెసుఒక్కటే సంకల్పముతో శాశ్వతిక ప్రభుత్వమునందు చేరినది అనేకసంకల్ప మేదనగాయావద్భారత దేశమునకు స్వాతంత్ర్యమును సాధించుట. కొరకే అది విశుద్ధమైన కర్తీలేని స్వాతంత్ర్యం. యావద్భారత స్వాతంత్ర్యమనగా ముస్లింలీగుకూడా స్వాతంత్ర్యమును సాధించుటయగును. అట్టి సాధన విధానమునను సరించుటయే వివేకము. ప్రజాస్వామ్యమునకును మానవ సౌజన్యమునకును సమ్మతమైనమార్గ మదియే. ఇప్పుడేర్పడిన శాశ్వతిక ప్రభుత్వములోనివారిని తమ శత్రువులుగా ముస్లింలీగువారు భావించుచున్నయెడల, వారు చాలా దుర్భ్రమపడుచున్నారని శాశ్వతిక ప్రభుత్వవర్గము తన ఋజువర్తనమువల్ల ఋజువుచేయవలసియున్నది

అయితే, ఇక కాంగ్రెసు మంత్రులు చేయవలసినపని ఏమిటి? దండి సత్యాగ్రహము జరిగిన దినములలో భారత నారీమణులుకూడా కని విని యెరుంగని రీతిగా ప్రబోధితులైరి. అవి మహత్తరమైన నూతన శకారంభ దినములు. ఆ దండి సత్యాగ్రహ దినములలో స్త్రీలు కూడా అమోఘమైన త్యాగము సాహసము చూపించిరి. కష్టించి కృషించుచున్న పేదజనసామాన్యమునకు స్వాతంత్ర్యమును సాధించుటకై ఆనాడు సాగించిన సత్యాగ్రహ యాత్ర దీక్షాభిన్నమైయుండెను. స్వేచ్ఛగా ఉప్పును తయారు చేసికొనే నీయవలెను సమస్యను పురస్కరించుకొని సత్యాగ్రహము ఆనాడు సాగింపబడెను కాబట్టి యీ కొత్తప్రభుత్వము ముమ్ముందుగా చేయవలసినపని ఉప్పుపన్నును పూర్తిగా రద్దుచేయడమే. అప్పుడుమారుమూలకు గ్రామములలోనున్న నిరుపేదకూడా స్వాతంత్ర్యోదయమైన దని గ్రహించగలడు. హిందువైనను, మహమ్మదీయుడైనను తదితరుడైనను దేశములోని పేదలందరును. యీ స్వేచ్ఛ నుభవించగలరు.

ఉప్పుపన్నుపైతే ఒక్కక్షణంలో రద్దుచేయవచ్చు కాని, మతసంఘముల సామరస్యము ఒక్కక్షణములో ఏర్పడేది కాదు. అది ఏర

కీర్తిశేషులైన
సత్రావధానుల రాయజీ భవేజీగారు

నరసాపురములో 'సబ్కాన్ట్రాక్టు అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్'కు చాలకాలముముందే మానేజింగ్ డైరెక్టరుగా నుండి ఆ సంస్థ నత్యున్నత దశకు తీసికొని వచ్చిన మహనీయుడు. గత రెండుసంవత్సరములనుండియు 'కాన్సర్' వ్యాధిపీడితులై, రాయపురము వైద్యాలయములో చికిత్స నొందుచు, 1946-వ సం॥ ఆగస్టు 22-వ తేదీని నరసాపురమునకు వచ్చి 23-వ తేదీనే స్వగృహమున 58-వ ఏట ఆకస్మాత్తుగ దివంగతులైరి. వీరి సతీమణియును, ఏకైక పుత్రుడును, అనేక మిత్రులు, బంధువర్గమును వీరి అకాలమరణమునకు విచారించుచు శోకసాగరమున నున్నారు పరమేశ్వరుడు వీరి యాత్మకు శాంతినొసంగుగాక!



తలనొప్పి, దగ్గు, జలుబు, వెన్నునొప్పి, అజీర్ణం నివారణకు అమోఘమైన మందు.

లాబెల్ ఇంగ్లీషులో వ్రాయబడ్డది

అమరచంద్ శోభాచంద్
కెమిస్ట్సు అండ్ డ్రగ్గిస్టు, మద్రాసు. 3

ఉత్తమమైన రకము! చౌకధర!

నిప్పు పెట్టెలు

మంచి కమిషనుతో "స్టాండర్డు" మరియు "కాబ్" బ్రాండు నిప్పు పెట్టెలు చౌకరేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు

STANDARD MATCH INDUSTRIES LTD, MYSORE

చిట్ మెండరు నోటీసు

గోదావరి సెంట్రల్ డెల్టాలో

నోటారినకి కైకలేయంబాళమిద మున్న గన్నవరము అక్విడక్టు 46 జలమార్గములమీద రీమాడల్ చేసి, R. C. వంతెనను నిర్మించుటకు, 8-10-46 తేది మధ్యాహ్నము 3-30 గంటలవరకు ధవళేశ్వరములోని, ధవళేశ్వరము సర్కిల్ P W D మాపరిం టెండింగు ఇంజనీరుగారిచే, సీలుచేయబడిన టెండర్లు స్వీకరింపబడును.

టెండరుఫారాలు ధవళేశ్వరములోని, ధవళేశ్వరము సర్కిల్ P. W. D. సూపరింటెండింగు ఇంజనీరుగారిమండి, టెండరు, టెండరు డాక్యుమెంట్ల పూర్తివివరములు పొందవచ్చును.

ఏ ఆర్ వెంకట ఆచార్య,
ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు.

ప్రకటన

ఆంధ్ర విశ్వవిద్యాలయము

మచిలీపట్టణము లా కాలేజీకి

కావలసిన కొయ్యసామానులకు, నిర్ణీత ఫారములలో సీలుచేయబడిన టెండర్లు 26-9-1946 మధ్యాహ్నము 12 గంటలవరకు వార్డెనులోని ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారిచే కోరబడుచున్నవి. టెండర్లు అనాడే సాయంత్రము 4 గంటలకు తెరువబడును. టెండరుఫారము కాపీ, ఇతర వివరములు, ప్లానులు, రు 3/-లు చెల్లించి రిజిస్ట్రారుగారి నుండి పొందవచ్చును.

మద్రాసు అసెంబ్లీ

పోలీసుడిమాండ్‌పై చర్చ

మద్రాసు, సెప్టెంబరు 3 నిన్నను ఉదయం 11 గంటలకు మద్రాసు అసెంబ్లీ కె శివషణ్ముఖం పిళ్లైగారి అధ్యక్షతన సమావేశమైనప్పుడు ప్రశ్నలనంతరం ప్రకాశంగారు పోలీసుడిమాండ్‌ను ప్రతిపాదించారు. (డిమాండ్‌పై చర్చ మొదటిభాగం నిన్నను ప్రకటించాము. మిగతా ఈ దిగువ ప్రకటిస్తున్నాము.

అబ్దుల్ హమీదుఖాన్ గారుమాట్లాడుతూ యిల్లా చెప్పారు. ప్రజాశాంతి భద్రతలను కాపాడుటకు ఆస్తిని ప్రాణాలను రక్షించుటకు చోరీలు మున్నగు నేరాలను ఆపుటకీ తీయటానికి యింకా అనేకపనులు చేయటానికి పోలీసులు నియమితులై యున్నారు. ఈపని లన్నిటినీ వారు ఏవిధమైన లోపాలులేకుండా మామూళ్లమీదను లంచాలమీదను ఆశపడకుండా సక్రమంగా నెరవేర్చాలంటే జీతాలు పెంచడం అవసరమన్నారు

హానీసుగారు మాట్లాడుతూ పోలీసు శాఖను ఆదర్శమైన రీతిని సరిదిద్దవలెననీ, లంచగొండితనము మామూళ్ల పద్ధతి నశించాలంటే, వారికి జీవనోపాధికి తగినవిధమున జీతాలను పెంచడం అవసరమనీ, మేజిస్ట్రేటులు పోలీసుల చెప్పుచేతులలోనుంటారని ప్రజలలోగల అభిప్రాయం తొలగటానికి ప్రభుత్వం యిపుడు తలపెట్టియున్న న్యాయ కార్య శాఖల విభజన తోడ్పడవచ్చునని పౌరసత్వ హక్కులకు భంగం కలుగకుండా నుండేపక్షంలో పోలీసుల చర్యలు నెవరూ ఆక్షేపింపరాదని అన్నారు.

శ్రీ ఏ. బి. కెట్టిగారు పోలీసుడిమాండు మీద మాట్లాడుతూ సెక్యూరిటీ సెక్షనుల క్రింద వార్జిచేసే వ్యక్తులపై మోపబడు నేరములు నిజానిజములను జిల్లా పోలీసు సూపరింటెండెంటులు విచారణచేసి చర్య తీసుకోవలెగాని సరియైన విచారణ చేయకుండా వ్యక్తులమీద చర్య తీసుకోరాదన్నారు. దక్షిణకనరా, తూర్పుగోదావరి జిల్లాలలో న్యాయార్థుల దూదిధరలలో జాదములు జరగడం మన్నించవలెనని అన్నారు. పోలీసు సిబ్బంది తృప్తికరంగనుండి వారు తమ విధ్యుక్త కార్యాలు బాగా నిర్వహించటానికి వారికి జీతాలు పెంచడం అవసరమేయని కూడా చెప్పారు.

పతాసాహేబుగారు మాట్లాడుతూ సమ్మెలు ప్రోత్సహించిన కమ్యూనిస్టులు సమ్మెదార్లపనులను పోలీసులు చేస్తున్నారని ఆరోపణ చేయడం తగదనియు ప్రజలకు అవసరంగా యిబ్బంది కలిగించే యీ సమ్మెలు నిరర్థకమగునట్లు చేయుటకు పోలీసువారేగాక ఎంతటి పెద్దవారైనా సహాయపడడం హేయమని తనకు తోచలేదని కమ్యూనిష్టు లిట్టి అవసర సమ్మెలను ప్రోత్సహించి ప్రజలను యిబ్బంది పెట్టరాదనీ అట్టి చర్యలను నివారించుటకు తగినచర్యలను తీసుకోడం న్యాయమేయనీ అన్నారు. పోలీసుశాఖలో మస్లిములకు తగిన ప్రాతినిధ్యం ఉండాలనీ విన్నవించారు

కమ్యూనిస్టుల అవకతవకలు

జనాబ్ రజాఖాన్ గారు కోత తీర్మానాన్ని బలపరుస్తూ ఇల్లాచెప్పారు ముస్లిం లీగు పార్టీవారు కాన్‌స్టిటిట్యూషనల్ క్రియాన్ని అవశ్యమా కోరకున్నారు అయితే యిప్పుడు ఎవరైతే అధికారంలో ఉన్నారో వారే పోలీసుల ప్రతిష్ఠను కూలద్రోయటానికి బయటఉన్నప్పుడు ప్రయత్నించారు. ఇప్పుడు అధికారంలో ఉన్నవారిపై ఇతరులు ఆ అస్త్రాన్నే ప్రయోగిస్తుంటే అప్పుడు దూషించినవారి సహాయాన్నే అర్థించవలసివస్తోంది. తేనుకమ్యూనిస్టులను విమర్శించటానికి కాదు కాని కమ్యూనిస్టులు ఈ నాడు రాష్ట్రంలో అల్లరులు లేవటానికి ప్రయత్నిస్తున్నారని చెబుతున్నాను ఒకచోట పాకీవాళ్లసమ్మె అనీ, మళ్లీచోటపులతత్వాలను పురికొల్పికస్టాలను తెచ్చి పెడుతున్నారు ఈ విధంగా ప్రజలశ్రేయం కోసం పని చేస్తున్నామని వారనుకుంటున్నారేమోగాని, వారిపార్టీకోసం, వారికోసమే పని చేస్తున్నారు కాని, ప్రజలకోసం కాదని మనవిచేస్తున్నాను సమ్మె అనేదానికి ఇతర సమాధాన మార్గాలన్నీ విఫలమైన తాడే పూనుకోవాలి. కాని కమ్యూనిస్టులు అల్లాచెయ్యటంలేదు. అందువల్ల ప్రజలను నానా కష్టాలపాలుచేస్తున్నారు

కాంతిభద్రతలు తప్పక కాపాడి తీరవలసిందే. అది కమ్యూనిస్టులైనా సరే, మేమైనా సరే వారు పరిసే విచక్షణ అవసరం లేదు. ముస్లింలైనాసరే, కమ్యూనిస్టులైనా సరే అల్లరులకు కారకులైతే హర్షించేది లేదు అయితే ఈ రాష్ట్రంలో హిందూ ముస్లిం సామరస్యం బాగా ఉండటం సంతోషకరం ప్రధాని చేసిన విజ్ఞప్తి ఫలితంగా రాష్ట్ర ముస్లింలీగు నాయకులు చేసిన ఫలితంగా శాంతి నెలకొనటం ప్రశంసనీయం అయితే పట్టణంలో చూశారు మున్నగు ప్రాంతాల్లో కార్మికులు ముస్లింలపై కాలుదువ్వుతున్నారనే అభిప్రాయం ఉన్నది. ఈ విషయమై ప్రధాని జాగ్రత్త వహించాలి. రిటైర్డు ఉద్యోగులకు మళ్లీ ఉద్యోగాలు ఇవ్వటం కూడదు."

42 అత్యాచారుల విచారించాలి

టి ఎస్. పట్టాభి రామన్ గారు మంత్రిగారి డిమాండును బలపరుస్తూ ఇల్లా చెప్పారు—ఆ నాడు 42 లో మలబారు పోలీసుతో చేతులు కలిపి కాంగ్రెసువారిని అణగద్రొక్కిన కమ్యూనిస్టులే ఈ నాడు మలబారు పోలీసును రద్దు చెయ్యమంటున్నారు. మలబారు పోలీసును తీసెయ్యాలని కాంగ్రెసువా రెప్పటినుంచో చెబుతున్నారు 42 లో అత్యాచారాలు చేసిన వారిని విచారించి శిక్షించాలి పోలీసు అధికారుల పొగడబోతుతనాన్ని పోనాట్టాలి పోలీసుదళం ప్రజారక్షకదళం కావాలి. ఈ మధ్యన సేలంలో ఒక అడ్వొకేటుకృత్తినిర్వహణలో ఉండగా ఎవరో దౌర్జన్యంచేసి వీధుల్లోంచి పడేసి లాక్కుపోతున్నా, పోలీసులు కన్నెత్తి అయినా చూడలేదు. ప్రజలసేవకులను అనే సంకల్పాన్ని పోలీసుల్లో కల్పించిన నాడే ప్రజకు నిజమైన రక్షణ ఉండగలదు

అంతటితో సభవారు ఫలహారాలకు లేచారు.

బస్సుల్లో ముందుసీట్లు రిజర్వు

ఫలహారానంతరం మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశమైనది

అన్వార్ 'సాహెబ్ గారు పోలీసులు కూలీలవంటివారనీ వారిజీతాల హెచ్చించాలన్నారు బస్సులలో ముందుసీట్లు పోలీసులకు రిజర్వు చెయ్యడమనే పద్ధతిని తొలగించాలనీ ఎందుకూ పనికిరాని చెత్త కారి సరుకును పోలీసులగా చేర్చుకోరాదన్నారు.

శ్రీ కోసల్రాంగారు 42 లో పోలీసులు తుపాకుల కాల్పుల లాఠీఛార్జీల విచారణ చేయించాలన్నారు.

శ్రీనివర్తి వెంకటసుబ్బయ్యగారు 42 అత్యాచారాలను విచారించాలనీ, పోలీసు దళాన్ని జాతీయాయత్తం చెయ్యాలనీ అన్నారు

బ్రిటను పోలీసు ఆదర్శం

చేగం అమిరుద్దీన్ బ్రిటనులో పోలీసు ఆదర్శాన్ని కొనియాడుతూ అతడు పురుషుల చేతనేగాక స్త్రీలూ పిల్లలచేతనూ కూడా ప్రేమించబడతారనీ, ప్రజకు స్నేహితుడుగా వర్తిస్తాడనీ, మతవైమనస్యం ఇంతగాఢంగా ఉన్న ఈ రోజుల్లో భారత పోలీసులు బ్రిటిషు పోలీసులవలె ప్రజానురాగపాత్రులు కావాలన్నారు. స్త్రీలను పోలీసులుగా చేర్చుకోవటం అవసరమనీ, బొంబాయి, పంజాబు, తిరువాంకూరులలో ఆడపోలీసులు పనిచేస్తున్నారనీఅన్నారు

24 గంటలు పనిచేయవలసిన పోలీసుకు బతకటానికి తగిన జీతం ఇవ్వించటం ప్రభుత్వధర్మం కాదా అన్నారు.

విద్యావంతులను చేర్చండి

ఎస్. ఎస్. వరదాచారిగారు ప్రజాసద్భతులపై పోలీసుదళాన్ని సంస్కరించి సంఖ్యను పెంచకుండా శాంతి భద్రతలకు భంగంలేకుండా ఉన్న దళాలనే రాష్ట్రమంతటా సర్దాలన్నారు గత నాల్గు మూడేళ్ళలో మూడు, నాల్గు రెట్లు రిజర్వుల పెంచారనీ అందువల్ల ఇంకా హెచ్చించరాదనీ మలబారు పోలీసుల దళాన్ని రద్దుచెయ్యాలనీ కోరారు ప్రతి పోలీసుకు ఒక మోటారు సైకిల్ ఇవ్వాలనీ విద్యావంతులైనవారు ఈ సిబ్బందిలో చేరితేగాని మోక్షంలేదనీ 18-22 రూపాయలిస్తే ఏవిద్యావంతుని ఈ ఉద్యోగం ఆకర్షిస్తుందన్నారు ప్రజలకు పోలీసు స్టేషన్లంటే పోయిన విశ్వాసం పునరుద్ధరింపబడేట్లు చూడాలన్నారు ఏదేశానికి తగిన పోలీసు ఆదేశానికి వస్తుందనే సామెత ఒకటి ఉన్నదనీ భారతీయులు ఉత్తములు, శాంతిప్రియులూ అనీ అందువల్ల భారతదేశానికి శాంతియుతమూ, ధైర్యయుతమూ అయిన రక్షకభట దళం అవసరమన్నారు

ఆర్ వి స్వామినాథన్ గారు క్రిమినల్ ట్రెయిబ్యునల్సును రద్దుచెయ్యాలన్నారు. 42 లో రామ్నాడు జిల్లాలో పోలీసులు వర్ణనాతీతమైన వ్యభిచారాత్యాది అపరాధాలు చేశారనీ విచారించి దండించాలనీ హెచ్చరించారు

బి. పోకర్ గారు బానియంబాడి అల్లరుల గుణపాఠాన్ని తెలుపుతూ ప్రజలందరి ప్రాణధనాలను రక్షించవలసిన భారం ప్రభుత్వ కర్తవ్యమన్నారు.

హరిజనులను పోలీసులుగా చేర్చుకోవాలి

శ్రీ యస్ నాగప్పగారు పోలీసు డిమాండు బలపరుస్తూ సేలంలో 17 మంది హరిజన్ పోలీసులు బావిలో నీళ్లు తోడుకోడానికి వీల్లేకుండా అభ్యంతరం పెట్టటం జరిగిందన్నారు. వారందుకు ఆక్షేపించగా ఆ హరిజన్ పోలీసులను యితర చోట్లకు అధికారులు మార్చినారు ఇల్లా జరుగకుండా హరిజనులకు యితర సవర్ణులతోపాటు సమాన హక్కు ఉండునట్లు జేయాలని కోరుకున్నామన్నారు పబ్లిక్ యిళ్ల తలుపులను రాత్రివేళలలో సయితం పోలీసు అధికారులు తెరచి నిర్బంధమున నుండే ముద్దాయిలనుండి ఏమైనా వాఙ్మూలాలు తీసుకోటానికి వారిని హింసించడం జరుగుచున్నదీ ఈ పద్ధతిని వెంటనే మాన్పించాలని, పోలీసుశాఖలో నుండే హరిజనులు ఉన్నతోద్యోగాలు బడయుటకు వారికి తగిన ప్రోత్సాహంలేకున్నదనీ, హరిజన్ పోలీసులు ఉన్నతోద్యోగాలు పొందునట్లు వారిస్థితి బాగుచెయ్యాలన్నారు

శాంతి భద్రతలేవి?

శ్రీ పి వెంకటేశ్వర్లుగారు, ఎస్ ఐ రైల్వే సమ్మెకు కమ్యూనిస్టులు కారకులని తిడుతున్నారనీ. తాము కారకులు కాదనీ రైల్వే మేనేజరే కారకుడన్నాడు. కార్మికుల కోర్కెలతో తమ కన్నదూ సానుభూతి ఉన్నదనీ, అందువల్ల ఆపార్టీని అన్యాయంగా, ఘోరంగా దూషిస్తున్నారని వాపోయారు శాంతి భద్రతలనేవి బ్రిటిషు నియంతృత్వం కాళ్ళ తబ్రహ్మ కల్పించేసి, భారతీయుల బానిసలగా చెయ్యటానికే సంకల్పించబడినవనీ, "ఆంధ్రకేసరి" అవరవడినేనడవటం తమ అభిమతం కాదన్నారు సమ్మెచేసినవారి తలలు పగలకొట్టడమే శాంతి భద్రతారక్షణగా కనిపిస్తుందనీ, కర్ఫ్యూ ని, 70 ఏండ్ల ముసలివి తలపగలకొట్టడం దారుణంకాదా అన్నారు.

70 ఏండ్ల ముదుసలి గర్భిణి ఎల్లా అయిందని స్పీకరు అడగ్గా 70 ఏండ్ల ముసలిది వేరు, గర్భిణి వేరు అని సభ్యుల నవ్వు పనికాదు

వెంకటేశ్వర్లుగారు బి. డి యే పాలకుడుగా ఉన్నట్లున్నదనీ, పోలీసు ఆంధ్రకేసరి చేతుల్లోంచి తప్పిపోతున్నట్లు కనిపిస్తోందన్నారు కార్మికులకు డబ్బు లేదంటూ కోటి 25 లక్షలూ పోలీసులకు హెచ్చు ఎల్లా ఖర్చుచేస్తారన్నారు.

ప్రధాని సమాధానం

ప్రధాని చర్చకు ఇల్లా సమాధానం చెప్పారు- కాంగ్రెసు బ్రహ్మాండమైన 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని సాగించిందనీ ఈ యుద్ధం ప్రజాయుద్ధం కాదన్నదనీ అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కాంగ్రెసును నిందించింది దాన్ని తిరుగుబాటుఅనండి విప్లవమనండి, యుద్ధమనండి, భారత స్వాతంత్ర్యోద్యమం విప్లవంగా రూపుదాల్చింది. దాన్ని అణచడానికి ప్రభుత్వం సర్వశక్తులను వినియోగించింది. ఉభయపక్షాలు దౌర్జన్యాన్ని కత్తిని ప్రయోగించినవి. ప్రభుత్వం అసాధారణమైన అస్త్రాలను ప్రయోగించింది. ఆకాశంనుంచి బాంబులను వర్షించింది. ఈ రాష్ట్రంలోనే గాక భారతవర్షమంతటా గొండోపద్రవం ఆ ప్రభుత్వాన్ని ఎదిర్చింది కొన్ని 'గ్రామాల్లో చిత్రవధ జరిపారు ప్రజలు రైళ్లు తగులబెట్టారు ప్రభుత్వం ఇష్టంవచ్చినట్లు కాల్చారు రాజకీయాలతో సంబంధంలేనివాళ్లను, ఉద్యమంతో నిమిత్తంలేని వాళ్లను జానిసలను చేశారు. ఆ పోరాటఫలితంగా ఈ అసెంబ్లీ కొస్సలువచ్చినవి. ఈ మంత్రివర్గం వచ్చింది ఇది చాలా విచిత్రమైనస్థితి విదేశచరిత్రలో సామ్యంలేని ప్రత్యేకపరిస్థితి ఇది ఇంతవరకు గత ప్రభుత్వానికి అండను నిలచిన, పోలీసు ఇప్పుడు అధికారంలోకివచ్చినవారినిబలపరచవలసివస్తోంది, ఇప్పుడు అధికారంలోకివచ్చినవారికి ఇదిమరి విచిత్రస్థితే. పోలీసులకు కష్టమయిన స్థితే వెనుక మూపై అపరాధాలుచేసిన వారికి మనస్సుల్లో భయం కలగటం సహజమే.

పోలీసుల బలపరచినవారికి, పోలీసులకు గూడా మనపై ద్వేషం తీర్చుకోరా అని అనుకుంటున్నారు ఒకసారి ఈ ప్రభుత్వంలోకి వచ్చాక రాగద్వేషాలకు మేము వర్జించామని వాగ్దానం చేస్తున్నాము (వినండి-వినండి) ఒకసారి వ్యతిరేకంగా పనిచేసినవారు మేము అనుకూలంగా పని చేస్తారా అనటం సరికాదు. వాళ్లకు ఒక శిక్షణఉన్నది దాని ప్రకారం పూర్వప్రభుత్వ ఆజ్ఞల వాళ్లు శిరసావహించారు. మన కాంగ్రెసుకు శిక్షణ అనేది ఎల్లా ఉందో వాళ్లకూ ఒక శిక్షణఉంది. శిక్షణ అనేది ఎరగనివాళ్లకు మాత్ర యుగోదయంతో శిక్షణ అలవడింది

42 పోలీసు అత్యాచారాలను ఎల్లా మరుస్తాం? ఎల్లా విస్మరించగలం అంటున్నారు కాంగ్రెసు అధిష్ఠాన వర్గంవారు విధించిన శిక్షణ సూత్రాలకు భంగంలేకుండా ఎల్లా నడుచుకోవాలన్నది. మేము ఆలోచించాము. తేను జైలునుంచి వచ్చాక, పోలీసు కాల్పుల ఫలితంగా పీనుగులుపడిన స్థలాలను నేను దక్షిణాదిన చూసివచ్చాను అదివరకు తమ అధికారుల ఆజ్ఞల పాలించినవాళ్లను ఇప్పుడు మనం ఏంచేస్తాం? ఆ ఉద్యమంలో ప్రజలకు పోలీసులవల్ల, మిలిటరీవల్ల, మినహాదళంవల్ల ఎంత ప్రాణనష్టం, ఎంత ధననష్టం జరిగిందో అంచనా వెయ్యటం తరంగాని పని మనకువచ్చిన పరిహారాన్ని బ్రిటిషు ప్రభుత్వాన్ని అడుగుతామా? వైస్రాయి ప్రభుత్వాన్ని అడుగుతామా? అవ్వయిజర్లు ప్రభుత్వాన్ని అడుగుతామా? ఇది చాలా పెద్ద రాజ్యాంగసమస్య. మాకు తెలుసు. మన వాళ్లేవిషయము అడుగుతారని తెలుసు ఈ సందర్భములో కాంగ్రెసు అధ్యక్షుడు మాకు ఒక ఆజ్ఞను పంపించాడు. అది చెప్పటానికి వీలులేదు పరిస్థితులను అర్థంచేసుకోకుండా తొందరపడి మేమేమీ చెయ్యం. దయ్యాలు చెయ్యాలని కోరిన సభ్యులకు ఓర్పు అవసరమని విన్నవిస్తున్నాను. ఒక రిద్దరి సభ్యులకు తమ అభిప్రాయాలు వెల్లడించేటప్పుడు నిగ్రహముతో వెల్లడించాలని హెచ్చరించాను. ఇది చెనిటి ప్రభుత్వముకాదు గుడ్డిప్రభుత్వముకాదు. జాగ్రత్తగా అన్నీ ఆలోచిస్తుంది. పోలీసు ఆఫీసర్లు గూడా ఈ ప్రభుత్వము గత చర్యకు కనితీర్పు కుంటుందనే దుర్భిక్షమును పారద్రోలాలని నేను హామీ ఇస్తున్నాను పోలీసులు మనుష్యులే కాంగ్రెసు సభ్యులు మనుష్యులే వీరు దేవుళ్లూ మహర్షులూ, అయితే తప్ప ఆద్వేషరాగాలు పోవటం కష్టమే అయితే అనుమానంతో, సందేహంతో ఎంతకాలం మనం వెళ్లగలం? పోనీద్వేషంతో దీన్ని తోసేస్తాం. కొత్తపోలీసును పెడతామా? అందరు పోలీసులూ అపరాధాలు చేశారనీ, అందరినీ తీసెయ్యాలని అనటం న్యాయమా? మనం ఆ విషయం తధ్యమా మిధ్యయా అని ఆలోచించాలి.

వంబియారు, వెంకటేశ్వర్లు దండయాత్ర చేసేటప్పుడు అంతులేకుండా, కామా, ఫుల్ స్టాపులేకుండా సాగిస్తారు (హర్షం) ఇంతమంది సభ్యులు ఉండగా ఇద్దరుసభ్యులువచ్చి 'నిర్బంధం' 'నిర్బంధం' అని అంటున్నారే ఇందులో సత్యం ఏమిటి? వాళ్ల భాగస్వామ్యమెంత ఇందులో? వెంకటేశ్వర్లుయెడ నాకు సానుభూతి ఉంది కమ్యునిస్టులు ఏంచేసినా చెయ్యనిండి. ఏం ఆడినా ఆడనివ్వండి వాళ్ల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు అడ్డుకుండాఇష్టం వచ్చినట్లు మాట్లాడనివ్వండనే ధోరణిలో నేను ఉంటున్నాను. కొన్ని ఆరోపణలు కంప్లెయింట్లు పోలీసులనుగూర్చివచ్చాయి. ఎంతవరకు నిజమో నేను విచారణ చేయిస్తున్నాను.

'గోల్డెన్ రాక్'లో నేను దక్షిణాది నుంచివస్తూ దిగాను. కమ్యునిస్టులు, కార్మికులు చెప్పేది విన్నాను దేశంలోఉన్న ఆహారపరిస్థితి వారికి నచ్చచెప్పా. నేనేమీ పరిష్కారకర్తగా పోలేదు. అక్కడ పోలీసులు చాలాబాగా పనిచేస్తున్నారు అక్కడ కార్మికు లేంచేస్తున్నారు. కూర్చొని వర్కుషాపులో సమ్మెచేస్తున్నారు. ఇది ఎక్కడనుంచి వచ్చింది? ఎల్లావచ్చింది? ఇల్లా జరిగితే ప్రపంచంలో ఏ యజమానిగూడా ఏమీచెయ్యలేడు (వినండి వినండి) ఇది ఇల్లా ఉంటూండగా సవాలుపై సవాలన్నట్లు సమ్మెపైసమ్మె ప్రజలకు ఆహారం అందాలా? అందకపోతే జనం అన్నం లేక చచ్చిపోరా? అందుకోసం శాంతి భద్రతల కాపాడేబాధ్యత ప్రభుత్వానిది కాదా? ఈ ఆర్భన్మమైనసమ్మె వ్యవహారం మనకు అర్థంకాదు. ఈ సమ్మెనాయకులు ఏమిమాట్లాడుతున్నారో? వాళ్ళ బాధ్యత ఏమి? వాళ్ళవిధి ఏమి? దేశీయులకు వారిబాధ్యత ఏమి? ఆలోచించారా? (వినండి వినండి) ఈ సభలో నేనుగాని ఏ సభ్యుడుగాని ఏమీ మాట్లాడినా చెల్లుతుంది బయట ఏళ్లు ఏమిమాట్లాడుతున్నారో మీకు తెలుసునా? జ్ఞానం ఉన్నవాడికైనా ఈ రైలు ఉన్నదన్నంతమాత్రాన ఈ ప్రభుత్వానికి ఈ రైలుతో ఏమి సంబంధం ఉంది? ఈ ప్రభుత్వాన్ని విమర్శించి ప్రయోజనం ఏమి? ఈ రైలు కాళ్ళు కేంద్రప్రభుత్వానికి సంబంధించిందే వాళ్లు ఏంచేస్తున్నారో? రైలు బద్దీల కమ్మెలు ఎత్తేస్తున్నారు? దాని ఫలితాలు ఆలోచించారా బ్రతికటానికి తగిన జీతాలు అయినా దొరకని అభాగ్యుల పేరిట వీళ్లు న్యాయ తెలియకుండా యథేచ్ఛగా వ్యవహరిస్తున్నారు. ఒకసారి సెగ్గలేదు రెండోసారి సెగ్గలేదు మోప్లాలను తిరుగబాటు చేయిద్దామనుకున్నారు దేశాభిమానిలో గ్రాయించారు మలబారు వాళ్లను తేలిగ్గా వలలో వేసుకుందామనుకున్నారు (నవ్వు) ఈ విధంగా జరుగుతుంటే ప్రజకు క్షేమమనేది ఎక్కడ? ప్రజలను ప్రభుత్వాన్ని బలవంతంగా సమ్మెకో మెడం వంచలేదు (వినండి. వినండి) ఈ ఊర్లో సమ్మె నాయకనాములు ఇద్దరు నాదగ్గరకు రాగా ఆ అభ్యర్థనకు మేము మేలుచేస్తాం. ఆ మాట చెప్పమని చెబితే, వాళ్లు ఏంచేశారో చూశారా? వాళ్లను తీసుకొని ఈ కోటపై దండెత్తివచ్చారు. (నవ్వు) ఈఅభ్యర్థులయెడ మాకు సానుభూతిఉంది అయితే వాళ్లను ఈ నాయకులేవాళ్లు ఎల్లావల్లలో తోస్తున్నారో చూడండి? మర్యాద సభ్యత అనేది వాళ్లకు ఉండక్కర్లేదా? కోటలో వచ్చిఏమి అల్లరిచేశారో తెలుసా? యాభైమంది శిక్షపడ్డవాళ్లను, ఇతర శిక్షపడ్డవాళ్లను పక్షపాతం లేకుండా మేము వదిలేస్తే వీళ్లుచేసే వ్యవహారంఇది. 42 లో వీరు ఏంచేశారు కాంగ్రెసును పాతిపెట్టాలని యత్నించారు. చరిత్రలో అది రికార్డుగా నిలచిపోయింది. అంతా మాకు తెలుసు. ప్రభుత్వానికి జ్ఞానంఉంది. అర్థంచేసుకోగలదు దేనికైనా ఒక మితము అంటూఉంది ప్రజలు శాంతియుతంగా బ్రతకాలి శాంతి యుతంగా వర్తకవాణిజ్యాలు సాగాలి. శాంతిభద్రతల రక్షణ ప్రభుత్వ కర్తవ్యం

ఇకపోలీసులకు ప్రభుత్వానికి అవినాభావసంబంధం ఉంది. ఎక్కడైనా తప్పులు జరిగితే దిద్దవలసిందే. ఉద్యోగాల కోసం ఆకులాటికి లేదు, ఈకులాటికి లేదు, అంటే ఉన్న ఉద్యోగాలెన్ని? సముద్రంలో బిందువుకాదా? పోలీసుల ప్రజల సేవకులలా పనిచెయ్యాలని మా పక్షం సభ్యులు చాలామంది పాతధోరణిలోనే చెప్పారు. ఈ మంత్రులు ప్రజలసేవకులు. ఈ పోలీసులు మంత్రుల భృత్యులే కాదు. ప్రజలందరి భృత్యులూ కూడా "మంత్రి వర్గం అల్లా చెప్పింది. ఇది ఇల్లా చెయ్యాలి" అనే అధికారి ఎవడన్నా ఉంటే వాడికి ఇక్కడ స్థానంలేదు. ఎవడైనా విరుద్ధంగా వర్తిస్తే వాడు పోలీసువాడు కానీ, రెవెన్యూవాడుకాని గౌరవసభ్యులు చెబితే నేను వగ్గ తీసుకుంటాను.

ఇక మీ జీతాలు పెట్టింపు చేసుకున్నారు. వీళ్ల మూడేమిటో అంటున్నారు ఈదు స్థితి 150 వీరిండ్లుగా ఉన్నది. వీరందరికి తిండి, అన్నం, బట్ట కల్పించటం ప్రభుత్వధర్మం 6 రూ. నుంచి 80 రూ వెళ్ళటం స్వర్గం చేసివట్లే ఉంది. (నవ్వు) 8 రూ తెచ్చుకొనేవాడు 7, 8 గురు పిల్లలుగల కుటుంబాలను ఎల్లా పోషిస్తాడు? వీళ్లు లంచాలు పుచ్చుకుంటున్నారని అంటున్నారు వీళ్ల స్థితి పూర్తిగా మారితేనేగాని ప్రయోజనంలేదు. పెట్టి వాళ్లు, తలయారుతుకన్న తక్కువ జీతం పుచ్చుకునేవాళ్లు ఎవరు? ఈ పేదల స్థితి బాగుచెయ్యాలని నేను తెలుపుతున్నాను.

ఇక న్యాయపరిపాలన విషయంలో ఇది ప్రజాప్రభుత్వం కదా అని ప్రతిశాఖ వసభ్యుడూ వీరిపై కేసు తీసెయ్యండి వారిపై కేసు తీసెయ్యండని వస్తున్నారు. ధూలు ఎంతకఠినంగా ఉన్నా ఆయా కేసుల న్యాయా న్యాయాలను బట్టి మేము చర్యతీసుకుంటాము

లాఠీఛార్జి, కాల్పులు గూడా తగిన కారణం లేందే, చెయ్యరాదనే చెప్పాం శాంతియుతమైన పికెటింగ్ చెయ్యవచ్చు దౌర్జన్యరూపం దాలిస్తే నేప్రమాదం వస్తుంది గౌరవసభ్యులు చేసిన సూచనలన్నీ న్యాయమైనంతవరకూ ఆలోచిస్తాము" ప్రతిపక్షనాయకుడు, కోత తీర్మానాన్ని ఉపసంహరించుకున్నాక పోలీసుపద్దు ఆమోదించబడింది.

ప్రశ్నోత్తరాలు

మదరాసు, సెప్టెంబరు 3 మదరాసు అసెంబ్లీ యీదినం ఉదయం 11 గంటలకు స్పీకరు శ్రీ కే శివషణ్ముగంపిళ్లగారి అధ్యక్షతను తిరిగి సమావేశమైనపుడు మొదట యీ క్రింది ప్రశ్నోత్తరాలు జరిగినవి.

గన్నవరంలో మలబారు పోలీసుల దురాగతాలు

యం. ఏ సలాం సాహేబుగారు ప్రధానిని యిల్లా ప్రశ్నించారు.

(ఎ) వ్రస్లా గన్నవరంలో మలబారు పోలీసుల దురాగతాలకు గురియైన వారికి నష్టపరిహారం యివ్వాలని కోరుతూ ప్రభుత్వానికేమైనా విజ్ఞప్తులు వచ్చాయా?

స ఔను వచ్చాయి.

ప్ర. (బి) అల్లా విజ్ఞప్తి అందియున్నట్లయితే బాధితులకు నష్టపరిహారం త్వరలో యివ్వటానకు ప్రభుత్వం చర్యతీసుకొనునా?

స. తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులకు పరిహారము యిచ్చే విషయము మన ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

(సి) గన్నవరం సంఘటనలను విచారణ చేయటానికి ఒక అనధికార కమిటీని నియమించవలెనని ప్రభుత్వానికి ఏకైనా విన్నపాలు అందినవా?

స ఔను

(డి) అట్టి విన్నపాలే అందియుంటే ప్రభుత్వం యింతవరకు అనధికార విచారణకమిటీని ఎందుకు నియమించలేదు.

స ఈ సంఘటనలుగూర్చి కృష్ణా జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరకేంద్ర డిప్యుటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు విచారణచేసి అవసరమైన చర్య తీసుకున్నారు. మరి తిరిగి విచారణ అవసరము.

ఉపప్రశ్నలకు బదులు చెప్పుచు, ప్రకాశంగారు ప్రజలకు జరిగిన హానివిషయాలు అప్పట్లో పత్రికలందు ప్రకటింపబడినవనియు, పోలీసువారిలో కొందరిపై కేసులు చేయబడినందున డిప్లినరీ చర్య తీసుకొనలేదనియు చెప్పారు జిల్లాకాం

సన్‌షైన్‌గ్లాక్సో

గ్లిక్సో

బిడ్డలను బొద్దుగా పెంచును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. కె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్.
బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు

పరిశుభ్రపరచుట మరియు తక్కువ ఖర్చుతో ఎలాంటి స్టెరిలైజర్లను వంటబడును లేదు, అట్టడుగు అక్షరములు తెలుపుటకు వ్రాయుము హెచ్ కె ఫాస్టర్ అండ్ కో, లిమిటెడ్, పోస్టుబాక్సు, నం 202 బొంబాయి

Phone. 5078. మేము తయారుచేయుదుము Tele STRAINERS.

ఆయిల్ యెక్సుపెల్లర్లు



సోలర్ స్టాండర్డు, ఆర్డినరీ సైజులు నాణ్యమైనవి. భారీదులోనూ మరియు అన్ని రకాల యెక్సుపెల్లర్లకు విడిభాగములు గూడ దొరకును.

ఉచితపు కాటలాగునకు వ్రాయుడు.

THE PUNJAB OIL EXPELLER Co
Brandreth Road, Lahore 5(2 112)

500 పౌన్లు బహుమతి

24 గంటలలో యువకుడవుకమ్ము

అకాలములో దుర్బలుడవైనా, వృద్ధుడవైనా నిరాశచెంద నక్కరలేదు ఆశ్చర్యకరమైన విటమిన్ టానిక్కు విటోజెన్ నిన్ను యువకునిచే, శక్త్యుత్సాహముల నిచ్చును.

ది న్యూ ఈరా మెడికల్ కార్పొరేషన్, లండన్ వారిచే 1933లో విటోజెన్ ప్రవేశపెట్టబడినది. నేడది, దాని గుణమహిమవల్ల, ప్రపంచమంతటా కోరబడుచున్నది.

విటోజెన్ స్త్రీనిగాని, పురుషునిగాని, 15, 20 సంవత్సరములు తేతగా కనిపింపచేయును. ఇది శక్తిలోపమునకు, శారీరక మానసిక, నరసంబంధమైన బలహీనతకు సిద్ధౌషధము.

విటోజెన్ రక్తమును వృద్ధిపరచి, ఆకలిని హెచ్చించి, ముఖమును వికాసపరచును లోతుకుపోయిన చెక్కిళ్ళను నింపి, కళ్ళచుట్టూవుండే నల్లదనాన్ని తొలగించి, శరీరచ్ఛాయను మెరుగుపరచి, చర్మమును మృదులపరచును. కేశములకు నీలకాంతిచే శోభింపచేయును. తూకమును సరిచేయును. ఎంతటి వయసుగలవారికి కూడ విటోజెన్ ప్రతి అవయవమునకు శక్త్యుత్సాహముల నిచ్చును.

అద్భుతకారియైన యీ విటోజెన్‌ను ఒకసారి వాడిచూడుము

వస్తిపూర్తియైన వేలకుందిగూడ, విటోజెన్ వాడి 30 యేండ్లకుండే శక్తిని సంపాదించినారు. హాలీవుడ్‌లోని స్త్రీపురుష తారల తారుణ్యమునకు సక్రమంగా వాడబడిన యీ ఔషధ ప్రభావమే కారణము

జీవితసౌఖ్యమనుభవించువారికి ముఖ్యావసరము విటోజెన్ యౌవనము, ప్రాణశక్తి ఉత్సాహానికి విటోజెన్ వాడికెక్కినది. యీపూట విటోజెన్ వాడుట మొదలుపెట్టి, రేపేపాటికి, యువకుడవుకమ్ము.

ఒప్పుమతి ఆశ్చర్యకరమైన ఈ ఔషధము, పనిచేయలేదని ఋజువుపరచిన వారికి 500 పౌనులు రొక్కము బహుమతి యీయబడును.

20 రోజులకు 40 బిళ్లల సీసా రు. 5/-మాత్రమే.

మంచి కెమిస్టులవద్దను, స్టోరులలోనూ దొరకును. లేనిచో సరాసరి మాకు వ్రాసి వీపిగా తెప్పించుకొనవచ్చును తపాలాఖర్చులు ఉచితము.

VITOGEN AGENCY.
Bell Building, Sir P Mehta Road,
Bombay 1
TELEGRAMS "VITOGEN" | TELEPHONE — 34059 —

ఉత్తమ శైవమత గ్రంథము

పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము. డా॥ చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్షా, పురాతన, వాద మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు ఇంతనిర్దుష్టముగ ఈ గ్రంథము నిది వర కెవ్వరును ప్రచురించియుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన టీకకూడ కలదు.

ఆంధ్రగ్రంథమాల పో. బా. 212, మద్రాస్.

తాత్కాలిక ప్రభుత్వం

బొంబాయి ప్రణాళికను అమలుపరచవలెను

జి. డి. బిర్లా ప్రకటనము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1. జి. డి. బిర్లా గారు ఈ విధముగా ప్రకటనను చేసినారు

ఇది శుభదినము. అరవై సంవత్సరాల తీవ్రపోరాటము అయిపోయింది ఎంతో త్యాగము చేయడమున్నూ అయిపోయింది చిట్టచివరకు ఈనాడు స్వాతంత్ర్య పన్నిధానానికి వెళ్లసాధ్యమవుతున్నది దైవానుగ్రహమువల్ల అచిరకాలములో ఆంతరంగిక పోరాటమున్నూ సమసిపోయి స్వాతంత్ర్యము సిద్ధించగలదు. నూత్న రాజ్యాంగ విధానములో ఈ సమయములో పాల్గొనని సహాయపడడానికి ముస్లిములు నిరాకరించినారు. ఇది విచారకరమయిన విషయము వారు స్థితిగతులను సింహావలోకనము చేస్తే నూత్న భారతదేశ ప్రభుత్వస్థాపనకు ఇది అవసరమని వారు తెలుసుకొనగలరు.

ఈ జాతీయ పోరాటములో భారతదేశ వర్తక సంఘమువారు ఉచితస్థానము వహించినారు. జాతీయ ప్రభుత్వమువారు పెట్టుబడి విధానాన్ని అంగీకరించరని వర్తక సంఘము వారికిన్నీ తెలుసును అయితే అందువల్ల వారెన్నడూ జాతీయోద్యమములో చేరకుండా ఉండలేదు

స్వతంత్ర భారతదేశాన్నే మేము కాంక్షిస్తున్నాము. దేశైశ్వర్యాన్నే మేము కోరుతున్నాము. జాతీయ ప్రభుత్వముతో మేము సంపూర్ణముగా సహకారము చేయదలచుకొన్నాము. స్వరాజ్యము అనేది ఇంకా స్వప్నముగానేఉంది. ఇంతవరకూ శిస్తులు వసూలుచేసుకోడానికిన్నీ శాంతి భద్రతలకోసమున్నూ పరిపాలనము జరిగింది. భారతీయ విజ్ఞానాన్ని భారతీయ సాంఘికపరిస్థితులను విస్మరించినారు అవే జాతికి అయువుపట్టులు. బొంబాయి ప్రణాళికను తయారుచేసిన వారిలో నేనూ ఒకడను. అటువంటి ప్రణాళికను తయారు చేయడానికి జాతీయప్రభుత్వమే సమర్థము అయిందని నేను నమ్ముతున్నాను. ఈ నూతన ప్రభుత్వము అనేక సమస్యలను పరిష్కారము చేయవలసిఉంది ఈ ప్రభుత్వమే చేయకలుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు

మొట్టమొదటి సమస్య ఆహారము. కిందటి పాతిక సంవత్సరాలలోనూ ఆహారోత్పత్తి పెరగలేదు కాని జనసంఖ్య మాత్రము విపరీతముగా పెరిగింది. తిండి గింజలకొరత తాత్కాలిక విషయము కాదు. ఎక్కువగా పంటకావడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. వచ్చే అయిదుసంవత్సరాలలో పంట ముప్పయి డోకరాలు అయినా కావలెను విదేశాలనుంచి ఆహారాన్ని దిగుమతి చేసుకోవలెను. లేదా అన్నము లేక చచ్చిపోవలెను. కడుపునిండనిదే ఏవిధమయిన అభివృద్ధిన్నీ కాజాలదు.

రెండో పెద్దసమస్య వస్త్రము. వచ్చే అయిదుసంవత్సరాలలో యాభై డోకరాలయినా గుడ్డ ఎక్కువగా తయారు కావలెను. యుద్ధానికి పూర్వముకన్నా వస్త్రము ఇప్పుడు ఎక్కువగానే తయారు అవుతూఉంది. కాని గిరాకి ఎక్కువ అయిపోయింది గుడ్డ విషయములో అనేక నూర్పులన్నూ వచ్చినవి. అందువల్ల గుడ్డ ఎక్కువ తయారుకావడమే కాకుండా నాణ్యము అయినదన్ని తయారుచేయవలసి ఉంటుంది.

వీటితోటిపాటు పంచదార- కాగితము ఔషధాలు-ఇనుపసామానులుమొదలయినవి ఇంకా ఎన్నో కావలసిఉన్నవి వాటిని తయారు చేయడానికి యంత్ర పరికరాలు కావలెను. ఇందుకు విదేశము కరెన్సీ విషయమున్నూ పరిష్కారము కావలెను ఇందుకుతోడు ఇన్‌ఫ్లేషన్ సమస్య ఒకటి ఉంది ఎంత ఎక్కువగా ఉత్పత్తి అయితే అంత త్వరలో ఈ సమస్య తీరిపోతుంది. సరఫరాలు లేనప్పుడు కంట్రోలువల్ల ప్రయోజనము ఉండదు. అందువల్ల దొంగ వ్యాపారము ఎక్కువ అవుతుంది. అధికోత్పత్తివల్లనే దారిద్ర్యము అజ్ఞానతురత నిరుద్యోగ మొదలయినవన్నీ నిర్మూలనము అవుతవి.

గ్రామాలు అంధకార బంధురముగా ఉన్నవి వాటి పునర్నిర్మాణమున్నూ జరగవలెను. ఆయా కార్యములలో ధైర్యముతో వెంటనే కార్యనిర్వాహణానికి పూనుకోవలెను. బొంబాయి ప్రణాళికను స్వానుభవముతోనూ అత్యంత ఆలోచనతోనూ తయారుచేసింది. దానిని అమలు పరిచేట్లయితే పదిహేను సంవత్సరాలలో భారతదేశ సమస్యలన్నీ పరిష్కారము కాగలవు

ఎ. ఐ. సి. సి. సమావేశానికి ఢిల్లీలో ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 31 సెప్టెంబరు 23 వ తేదీనుండి ఇక్కడ జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ సమావేశములకు ఇక్కడ చేయవలసిన ఏర్పాటులను గురించి చర్చించుటకు ఢిల్లీ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ఇవాళ అసఫ్ అలీగారింటివద్ద సమావేశమైంది తిరిగి సెప్టెంబరు 2 వ తేదీ సమావేశమై నిర్ణయం చేస్తుంది.

విదేశాలతో కొత్త ప్రభుత్వ సంబంధాలు

ప్రత్యేక రాయబారుల నియామకం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 31 ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం తరఫున వాషింగ్టన్‌లో హైకమిషనర్ పనిచేస్తున్నాడు అమెరికా ప్రభుత్వం తరఫున కూడా ఢిల్లీలో ఒక కమిషనర్ వున్నాడు వాషింగ్టన్‌లోని ఇండియా హైకమిషనర్‌కు ప్రత్యేక మంత్రి హోదా ఇస్తే అందుకు అమెరికా ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది న్యూఢిల్లీలోవున్న అమెరికా కమిషనర్‌ను అమెరికా రాయబారిగా పరిగణిస్తారట వైనా ప్రభుత్వంకూడా ఇదేవిధమైనమార్పులకు సమ్మతిస్తుందని తెలుస్తున్నది రష్యా ప్రభుత్వంకూడా న్యూఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిని నియమించకచ్చునని, తద్వారా భారతదేశంలో ప్రత్యక్ష సంబంధాలను పెట్టుకొనవచ్చునని విషయజ్ఞులైన వారి ద్వారా తెలుస్తున్నది.

విదేశశాఖపై భారతీయుడి అధ్వర్యం

శాసనసంబంధమైన చిక్కులపరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 31 విదేశ్యవహారాల శాఖను పండిట్ నెహ్రూ స్వీకరించేవిషయం ఇంకా ఇదమిత్థమని తేలలేదని తెలుస్తున్నది. 1935 ఇండియా ప్రభుత్వ చట్టాన్ని అనుసరించి విదేశ్యవహారాలు వైస్రాయి ప్రత్యేక బాధ్యతకు సంబంధించినశాఖ. ఈ కారణంచేత, మిగతా శాఖల మాదిరిగా విదేశశాఖను వైస్రాయికార్య వర్గసభ్యులలో ఒకరు తీసుకోడానికి వీల్లేదని రాజ్యాంగ శాస్త్రజ్ఞుల అభిప్రాయం

అధికారపర్గాలలో ఇండియన్ యునైటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి విచారించగా, విదేశ్యవహారాలశాఖపై భారతీయ సభ్యుడు అధ్వర్యం వహించేటట్లు చేయవలెనంటే జరగవలసిన శాసనసంబంధమైన మార్పులను గురించి వైస్రాయి శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

సిఖ్కులు పాకిస్తాన్ అంగీకరించరు

మాస్టరు తారాసింగు ప్రకటనము

సిమ్లా ఆగస్టు 31. "తత్రత్రా రాజ్యాంగవిధానములో ఏవిధముగానూ ఏరూపముగానూ పంజాబులో ముస్లిము ప్రాబల్యాన్ని సిఖ్కులు సహించరు" అని అకాలీనాయకుడు మాస్టరు తారాసింగు చెప్పినాడు. ఆయన ఇంకా ఈ విధముగా చెప్పినాడు. "నాకు ఇంతవరకున్నూ జిన్నాదగ్గిరనుంచి ఉత్తరములేదు. తాత్కాలిక ప్రభుత్వములో పధ్నాలుగు మంది సభ్యులకున్నూ అయిదుగురు హిందువులు అందువల్ల పంజాబులో ఉత్తరత్రా రాజ్యాంగ విధానము ఈ పద్ధతుల మీద స్థాపనము కావలెనని సిఖ్కులు కాంక్షిస్తున్నారు. ముస్లిము ప్రాబల్యముతో పాకిస్తాన్‌ను సిఖ్కులు ఏర్పడనీయరు.

మద్రాసుమంత్రివర్గసమావేశం

చెన్నపట్నం, సెప్టెంబర్ 2 ఇవ్వాళ 10 గంటలకు మంత్రివర్గసమావేశం అవసరస్థితిగతులలో శాంతిభద్రతలను కాపాడడమెట్లు అన్నది చర్చింపబడింది. కర్ఫ్యూ ప్రకటించడానికి, అవసరమైతే సైనికసహాయం పొందడానికి, ఇప్పుడు గవర్నరు ఆర్డినెన్సుకింద, డిఫెన్సు ఆఫ్ ఇండియారూల్స్‌కింద ఉన్న అధికారాలను శాసనసభద్వారా ప్రభుత్వంవారు తీసుకోవడానికి నిర్ణయించారని ఇందుకోసం ఒకబిల్లును ప్రవేశపెడతారని తెలుస్తోంది.

మదరాసు రేడియో

సెప్టెంబరు 5 గురువారము

(వి. యు. యం. 211 మీ) ఉ॥ 7-30 రికార్డులు. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 టాకీరికార్డులు. 8-30 జి. వి. కృష్ణమూర్తి మ॥ 1-0 మనీశాయిండిలి. 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 రికార్డులు 2-5 సారంగి. 2-15 హైస్కూళ్లకై ఆంగ్లమున ప్రసారం. 2-45 రికార్డులు సా॥ 4-8 పి లీలా 5-30 ఈరోడు విశ్వనాథయ్యర్ 6-0 ఆంగ్లమునవార్తలు. 6-20 రాజలక్ష్మి సంతానం. 7-0 జంత్రపుష్పోత్సవం 7-15 రికార్డులు. రా॥ 7-45 నవీనసంగీతం. 8-0 శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి (వీణ) 8-30 తిట్టే కృష్ణఅయ్యంగార్ 9-0 ఆంగ్లమున వార్తలు 9-40 మంచాల తెలుగునాటకం.

మదరాసు 2. ఉ॥ 7-10 మ॥ 2-5 సా॥ 7-15 తెలుగులోవార్తలు సా॥ 6-30 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-30 పరిచయము(తెలుగు) 9-7 రికార్డులు

తిరుచినాపల్లి

సా॥ 5-0, రా॥ 9-45 పి సాంబశివ అయ్యర్ (వీణ) 7-0 కే జే పద్మ రా॥ 7-45 సాత్తూరు యస్. కృష్ణయ్యంగార్. 9-15 (తమిళనాటకం)

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 3

వేరుసెనగ: (581 పౌ॥ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెక్సికో (సేల్స్‌టాక్సుతోసహా) పస్తు మదరాసువెల 97-0-0.

ఇంగ్లీషు కాండి (500 పౌను గలది) 1-8 చెక్కురకంస్టాకులేదు. ఎక్సు పెల్లర్ (సేల్స్‌టాక్సుతోసహా) మదరాసు, "ఆఫీసు" సెప్టెంబరువెల 226-0-0 "బజారు" 230-0-0 టెంకాయనూనె 88 పౌనుగలడబ్బా 84-12-9 తమదంపిల్ డిలివరి ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 265-0-0 చక్కెర, ఉయ్యాలరు "ప్యారీ" 52-6-7, మోతిహారీ 52-8-10

బంగారు- బండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1 కి, ఎడ్వర్డు బొమ్మ వెల 68-0-0 పెట్లాబంగారు తులం 99-8-0 మూసుబంగారు 98-8-0 సీమ బండి తులము 100 కి (రాడి) 167-0 0 తులం బండి 1 కి 1-11-6

మా వద్ద అనేకరకముల సిగరెట్టు కేసులున్నవి

వెండివి రు. 75/-నుండి

క్రోమియం ఎంజిన్ టరన్డ్ రు. 25/-నుండి

P. ORR & SONS, LTD.
MADRAS

కావలెను

ఎండుచేపలు, పొగచేపలు మున్నగు చేపల ఆహారపదార్థ విషయములలో ప్రవీణులైన ఒకరు వెంటనే కావలయును ఉద్యోగము ఖాయము మరతులను దెలుపుచు ఈక్రింది అడ్రసుకు వ్రాయుడు.

THE KENICO PRODUCTS LTD.,
P O Box NO 616, KARACHI

కనపడుటలేదు

మతిస్థిరతలేని నాతల్లి కిష్టమ్మాల్ (వయస్సు 55 సం॥) అమ్మమ్మ చూడమ్మాల్ (వయస్సు 70 సం॥) యిరువురు నా యిల్లువదలి కొన్నిరోజుల క్రితము వెళ్లినారు. వారెక్కడ నున్నదీ తెలియుటలేదు వారిని గూర్చిన ఏ వార్తయైన ఎవరైనను తెలిపిన యెడల కృతజ్ఞతాపూర్వకముగా స్వీకరింపబడును

కె. కుప్పుస్వామి,
29, జనరల్ ముత్యప్ప మొదలివీధి, జి టి మద్రాసు

లివర్‌జెన్

సమపాళ్లలోలేని ఆహారపు ప్రతిఫలము

విశేషించి బుద్ధిబలా న్నుపయోగించి కష్టించే మేధావంతులు, చాలనివైహిక పరిశ్రమ వల్లా, అలవాటుగా తీసుకుంటూ వుండే ఆహారంవల్లా, నిత్యమలబద్ధకంతో బాధపడుతూ వుంటాడు అట్టివారికి "లివర్జెన్", అధికంగా శాకాహారములు గుణవరచును S. T. L.

డిడిట్ DiDiT

పురుగులు క్రిములు శాశ్వతముగా తొలగించును. మిత్రమండలి పేనలచే నువయోగింపబడినది. ఇప్పుడు మద్రాసులో యీక్రిందివారివద్దదొరకును

సౌత్ యిండియా ఏజన్సీస్
మెసర్సు విల్‌ఫ్రెడ్ పేరీరా లిమిటెడ్.
మెసర్సు పి మహమ్మద్ సాలియా సాహెబ్ అండు సన్సు, వైట్ షాపు, Mr ఏ పి పేరీ.
మెసర్సు సుమిత్రాస్
మరియు రాలి బ్రదర్సు లిమిటెడ్ వర్ ఏజన్సీలలోను ఇతరప్రదేశములలో పెద్ద బ్రోకరులు.
కెమిస్టులవద్దను దొరకును
సోల్ యింపోర్టర్లు:
రాలి బ్రదర్సు లిమిటెడ్.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహవ్రణము, పెగ్గ, నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాంబలాగు ఔషధము జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోదావరం, తూర్పుగోదావరి జిల్లా.

సంప్రదించుడు

నరముల దౌర్బల్యమునకు, స్త్రీ పురుష సంబంధములైన సకల పురాణ వ్యాధులకు సెక్సాలజిస్టు డా॥ నారూను మద్రాసు జి టి 24, బ్రాడ్వేలో నారూ హాస్పిటలు నందు సంప్రతించుడు.

రోజూ ఉదయము 8 మొదలు 12 వరకు, సాయంత్రము 4 మొదలు 8 వరకు
ఆదివారములు ఉదయము 8 మొదలు 12 వరకు మాత్రమే

N B చికిత్సా విషయమంతయు మిక్కిలి రహస్యముగా నుంచబడును జవాబుకు తపాలాబిళ్లలు పంపవలెను. వరిబీజము, మూలశంక వ్యాధులు, శస్త్రచికిత్స అక్కరలేకుండా వారమురోజులలో కుదుర్చబడును సెం 1

21 సంవత్సరాల నీటైన అభివృద్ధి

నిధానము అభ్యుదయము గల యాజమాన్యము "ఆంధ్ర"కు ప్రజల విశ్వాసము పాలసీదార్ల నమ్మకము దృఢంగా చేకూర్చినాయి ప్రీమియము రేట్లు తక్కువ పాలసీ షరతులు సుకరము వీటూ ప్రజాళికి మి అవసరాలకు అనుకూలం. ఇవన్నీ "ఆంధ్ర"ప్రత్యేకరక్షణ విధానంయొక్క మేలి సౌకర్యములు!

1945 సం॥ క్రొత్త వ్యాపారం 105 లక్షలు
రిన్యూయల్ అయ్యే అతి స్వల్పం 7 %
నిధి 75 లక్షలు

అన్ని విధమా వ్యాపారము కూడ సర్వ హంతి యున్నది.

1925 స్థాపితము

ఆంధ్ర
ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

బ్రాంచి ఆఫీసు ఆంధ్ర యిన్సూరెన్సు బిల్డింగు, తంబుచెట్టి వీధి, జి. టి మదరాసు.

కుమారన్

శ్రేష్ఠమైనకాఫీ
త్రాగి ఆనందించుడు
తయారుచేసినది.
కుమారన్ కాఫీ వర్క్సు,
సేలం.

IODISOL అయోడిసాల్

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచన సాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, పురుగులు, చిడుము మున్నగువాటి మూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. అందరు కెమిస్టులవద్దను, జనరల్ మర్చంటు స్టోరులలోను దొరకును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

తయారుచేయువారు వెల సీసా ఒకటికి రు. 2/-

THE SOUTH INDIAN MFG., CO., MADURA



DINGHY Brand

READY MIXED PAINT

నాణ్యమైన ఈ "డింగి" బ్రాండు రెడి మిక్సెడు పెయింటు ఆకర్షణీయమగు అనేక రంగులలో దొరకును. అరినపుడు ఇది బాగుగా బిగిసి అందమైన నూనె మెరుపు నిచ్చును.

Shalimar
PAINT, COLOUR & VARNISH CO., LTD.
POST BOX 136. MADRAS

తెలుగు:
మెసర్సు, బ్రిటిష్ కలరుమాను ప్రైవేటు
లిమిటెడ్ విశాఖపట్నము విజయనగరము కాకినాడ రాజమండ్రి

4 SM-6

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.